జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 13 సంచిక 305 విశాఖపట్నం | బుధవారం 21 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00

# థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: జగన్

## కోవిడ్ నివారణ, వ్యాక్సినేషన్‌పై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



తాడేపల్లి,జులై 20, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ నివారణ, వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సమర్ధ నిర్వహణ ద్వారా ఎక్కువ మందికి వ్యాక్సినేషన్ ఇవ్వగలిగామన్నారు. గర్భిణీలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా కొనసాగాలన్నారు. థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు.

''పీడియాట్రిక్ సూపర్‌కేర్ ఆస్పత్రుల పనులను వేగవంతం చేయాలి. పోలీస్ బెటాలియన్స్‌లో కూడా కోవిడ్‌కేర్ ఎక్విప్‌మెంట్‌తోపాటు వైద్యులను నియమించాలి. కమ్యూనిటీ ఆస్పత్రుల స్థాయివరకు ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. పీహెచ్‌సీల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉండాలి. సబ్ సెంటర్ల వరకు టెలీమెడిసిన్ సేవలు, ఇంటన్‌నెట్ సౌకర్యం ఉండాలని" సీఎం జగన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే....:

రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన వ్యాక్సిన్ డోసులు 1,80,82,390

ఇంకా (బ్యాలెన్స్‌డు డోసులు) వినియోగించాల్సిన డోసులు 8,65,500

ఇప్పటివరకు ఇచ్చిన డోసులు సంఖ్య 1,82,49,851

సమర్ధ నిర్వహణ ద్వారా దాదాపుగా 11 లక్షల డోసులు ఆదా

ఐదేళ్లలోపు పిల్లలున్న తల్లులందరికీ 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తయింది

విదేశాలకు వెళ్లే వారిలో ఇప్పటివరకు 31,796 మందికి వ్యాక్సినేషన్

సమర్ధ నిర్వహణద్వారా ఆదా చేయడం సాధ్యమైంది

45 సంవత్సరాల దాటిన వారికి వ్యాక్సినేషన్ పూర్తయిన తర్వాత ప్రయారిటీగా ఉపాధ్యాయులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలి

గడిచిన మే నెల నుంచి ప్రైవేటు ఆస్పత్రులకు కేటాయించిన వ్యాక్సిన్ డోసులు 35 లక్షలు

కేవలం సుమారు 4,63,590 డోసులు మాత్రమే వినియోగం

ఆ కోటాను రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయం

గర్భిణీ స్త్రీలకు వాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా కొనసాగాలి

వాక్సినేషన్‌పై వారికి అవగాహన కలిగించాలి

అధికారులకు స్పష్టం చేసిన సీఎం

థర్డ్ వేవ్ సన్నద్ధత

థర్డ్ వేవ్ వస్తుందన్న సమాచారం నేపధ్యంలో సన్నద్ధంగా ఉండాలి

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో నిర్మించదలచిన పీడియాట్రిక్ సూపర్ కేర్ ఆస్పత్రుల పనులను వేగవంతం చేయాలని సూచన

పోలీస్ బెటాలియన్స్‌లో కూడా కోవిడ్ కేర్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుతో పాటు వైద్యులను నియమించాలి

కమ్యూనిటీ ఆస్పత్రులు స్థాయివరకు ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

పీహెచ్‌సీల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు అందుబాటులో ఉంచాలి

(మిగతా 2లో..)

# అఖిలపక్ష నేతలతో ప్రధాని మోదీ సమావేశం

### హాజరైన వైఎస్సార్‌సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి



ఢిల్లీ: అఖిలపక్ష నేతలతో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం సమావేశం నిర్వహించారు. కరోనా కట్టడి చర్యలు, వ్యాక్సినేషన్‌పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి పాల్గొన్నారు.కాగా, కరోనా వ్యాక్సిన్ల పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశంలో నాలుగు వ్యాక్సిన్లు సిద్ధంగా ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. వీటితోపాటు మరో వ్యాక్సిన్ ప్రీ క్లినికల్ దశలో ఉందని వెల్లడించింది. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా విజ్ఞాన మరియు సాంకేతిక మంత్రి జితేంద్ర సింగ్ మంగళవారం చెప్పారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ల పరిశోధన, అభివృద్ధి నిమిత్తం కేంద్రం ప్రకటించిన మూడో ఉద్దీపన ప్యాకేజీ 'ఆత్మనీభర్ భారత్ 3.0' లో భాగంగా 'మిషన్ కోవిడ్ సురక్ష - ఇండియన్ కోవిడ్ -19 వ్యాక్సిన్ డెవలప్మెంట్ మిషన్' ప్రకటించినట్లు సింగ్ తెలిపారు.

# నాబార్డు నుంచి రూ.1,600 కోట్లు రుణం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థకు నాబార్డు నుంచి రూ.1,600 కోట్లు రుణం మంగళవారం విడుదలైంది. వీటితో పౌరసరఫరాల సంస్థ ధాన్యం సేకరించి 21 రోజులు దాటిన బకాయి రూ.1,200 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రబీ ధాన్యం సేకరించిన పౌరసరఫరాల సంస్థ రైతులకు రూ.3,400 కోట్లు బకాయి పడింది. కేంద్రం నుంచి రూ.5,056 కోట్లు విడుదల కావాల్సి ఉంది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ పనులు ముమ్మరంగా ప్రారంభం కావడంతో రైతులకు సాగుకయ్యే ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రం మాత్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ నెల 25న కేంద్రం రూ.1,600 కోట్లు నుంచి రూ.2 వేల కోట్లు వరకు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలందినట్లు పౌరసరఫరాల శాఖ కమిషనరు కోన శశిధర్ 'ప్రజాశక్తి'కి వెల్లడించారు. నిధులు విడుదల కాగానే వారంలోపు చెల్లింపులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు.



# ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట

అమరావతి: మెగా సోలార్ ప్రాజెక్ట్ టెండర్లను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను ఏపీ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా, విచారణ చేపట్టిన న్యాయస్థానం.. టెండర్లకు సంబంధించి ఒప్పందాలు చేయొద్దని ఆదేశించింది. కౌంటర్లు దాఖలు (మిగతా 2లో..)

# విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలి: మోపిదేవి



న్యూఢిల్లీ: విభజన చట్టంలోని హామీలన్నీ కేంద్రం అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలు ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్నాళ్ళు తాము కేంద్ర ప్రభుత్వం స్పందిస్తుందని వేచి చూశామని.. ఇక ఆలస్యం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కరోనా నియంత్రణలో ఏపీ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందన్నారు. ఒకే రోజు రికార్డు స్థాయిలో 13 లక్షల మందికి వ్యాక్సినేషన్ చేసి జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించామన్నారు. ఇచ్చిన డోసుల కంటే అత్యధిక మందికి వ్యాక్సినేషన్ ప్రక్రియ జరిగిందన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను అనేక మార్గాల్లో ప్రభుత్వం ఆదుకుందని వివరించారు. టీడీపీ ఎంపీ.. రాజ్యసభలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని.. టీడీపీ ప్రచారం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మోపిదేవి దుయ్యబట్టారు.

# మరో వారంపాటు నైట్ కర్ఫ్యూ పొడిగింపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో వారం పాటు నైట్ కర్ఫ్యూను ప్రభుత్వం పొడిగించింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి. కోవిడ్ ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం పేర్కొంది. కోవిడ్ నివారణ, వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో నిర్మించదలచిన పీడియాట్రిక్ సూపర్ కేర్ ఆస్పత్రుల పనులను వేగవంతం చేయాలని సూచించారు."పోలీస్ బెటాలియన్స్‌లో కూడా కోవిడ్ కేర్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుతో పాటు వైద్యులను నియమించాలి. కమ్యూనిటీ ఆస్పత్రులు స్థాయివరకు ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. పీహెచ్‌సీల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు అందుబాటులో ఉంచాలి. సబ్‌సెంటర్ల వరకు టెలిమెడిసిన్ సేవలు, ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలి. అప్పుడే వారితో పీహెచ్‌సీల వైద్యులు కూడా వీసీ ద్వారా అందుబాటులోకి వస్తారు. కోవిడ్ ఆంక్షల్లో భాగంగా మరో వారం రోజుల పాటు నైట్ కర్ఫ్యూ కొనసాగించాలి. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు కొనసాగించాలి. కోవిడ్ ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలని" సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

## సంచార జాతులకు ప్రాధాన్యత ఇచ్చిన నేత సీఎం జగన్



అమరావతి: సంచార జాతులకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని, వాటిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.చంద్రబాబు హయాంలో ఇన్ని అవకాశాలు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. సమాజంపై, ప్రజలపై సీఎం జగన్‌కు ప్రేమ ఉండటం వల్లే ఇది సాధ్యమైందన్నారు. సీఎం చెప్పినట్లు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు: పీతల సుజాత



విజయవాడ: అమరావతి రాజధానిలో ఏలాంటి అవకతవకలు జరగలేదని సుప్రీంకోర్టు తీర్పు వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టని మాజీమంత్రి పీతల సుజాత అన్నారు. ఇకనైనా నిరాధార ఆరోపణలతో కోర్టులకి వెళ్ళి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలను బట్టి విధానపరమైన నిర్ణయాలు జరగాలి కానీ పాలకులు ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకుంటామంటే రాజ్యాంగం ఒప్పుకోదన్నారు.సుప్రీంకోర్టు తీర్పుతోనైనా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరుచుకుని అందరికి ఆమోధయోగ్యమైన అమరావతినే రాజధానిగా కొనసాగించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# అందరి మనిషి దాసరి వెంకటరావు



రైతే రాజన్నది నిజం అయితే ఇతనిని తప్పక రైతు రాజు అని తప్పక అనవలసిందే. ఎందుకంటే నిత్యం తన పొలాల్లో అందరికీ అవసరమయ్యే పంటను పండిస్తుంటాడు. పర్చూరు మండలం, ఏడుబాడు లో జన్మించిన నిత్య శ్రామికుడు మన దాసరి వెంకటరావు. తన పని తాను చేసుకుంటూ సాధారణ జీవితం గడిపే మిత్రుడు వెంకటరావుకు తన పొలాలు, తన ఊరు అంటే చాలా ఇష్టం. ఊరులో అందరితో హాయిగా కలసి మెలసి జీవనం సాగిస్తుంటాడు. ఇతనిని నాకు తెలిసి ఒక్కరు కూడా విభేదించేవారు లేరంటే అతిశయోక్తి కాదు.

తన పిల్లలను చక్కగా చదివించుకుంటూ జీవనం సాగించే ఇతనికి అప్పటి వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతుల గురించి చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ఆకర్షించాయి. తరువాత జననేత జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రజా సంకల్ప పాదయాత్ర మన వెంకట రావును ఆకర్షించింది. ఆలోచింపజేసింది. మనస్సులో ప్రజలకు ఏదో చెయ్యాలన్న తపన, ఆలోచనలు తనను నిద్రపట్టనీయని సందిగ్ధ పరిస్థితులలో స్థానిక పర్చూరు కేంద్రం గా జరుగుతున్న రాజకీయాలను, ప్రజా పోరాటాలను నిశితంగా పరిశీలిస్తూ వున్నాడు. క్రమంగా పర్చూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనలు కలిగిన రావి రామనాధం బాబు గారితో పరిచయం క్రమంగా మంచి స్నేహానికి దారి తీసింది. అనేక విషయాలను తెలుసుకోవాలనే తన ఆలోచనలకు అనుగుణమైంది. తాను తెలుసుకున్న పలు విషయాలను అందరితో పంచుకునే అలవాటు మొదటి నుండి కలిగి ఉన్న తన ఆలోచనకు తగినట్లుగా " పర్చూరు నియోజకవర్గ వైసిపి మీడియా కన్వీనర్ " అన్న చిన్న పదవి లభించింది. ఈ పదవికి సంబంధం లేకుండా తాను చాలా విషయాలను అందరికీ పంచాడు. పర్చూరు నియోజక వర్గంలోని అన్ని మండలాలకు మండలాలకు, గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ, పరిపాలన విషయాలను ఉదయం నుండి ప్రతి రోజూ సాయంత్రం వరకు అందిస్తూనే ఉంటాడు. అందరిని అలర్ట్ చేస్తుంటాడు. దాసరి వెంకటరావు పర్చూరు నియోజక వర్గ మీడియా కన్వీనర్ గా అందిస్తున్న పలు విషయాలను బట్టి అధికారులు, చిన్న, పెద్ద రాజకీయ నేతలు సైతం తమ నియోజకవర్గ, మండల, గ్రామ ఎ ం య ట న ల న ం రూపొందించుకుంటారంటే మన వెంకటరావు చేస్తున్న శ్రమ ఎంత గొప్పదో మనం అర్థం చేసుకోవచ్చు. ప్రతి వ్యక్తితో ఎంతో ఆప్యాయంగా, ఆత్మీయంగా, ఒక కుటుంబ సభ్యునిగా మెదిలే మన దాసరి వెంకటరావు వైసిపి పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించాలని పర్చూరు నియోజకవర్గ ప్రజలు పార్టీలకు అతీతంగా కోరుకుంటున్నారు.

# ఒంగోలు వైసీపీలో గ్రూపుల టెన్షన్

ప్రకాశం, జూలై 20,:ఇద్దరూ మంత్రి అనుచరులే. హోదాకు తగ్గ పదవుల్లోనే ఉన్నారు. కానీ.. ఆధిపత్యపోరు వారిని కుదురుగా ఉండనివ్వడం లేదు. పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో వైరం వచ్చేసింది. ఎవరికి నచ్చజెప్పాలో.. ఇంకెవరిని బుజ్జగించాలో తెలియక తలపట్టుకుంటున్నారట ఆ అమాత్యుడు. ఆ గొడవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ గంగాడ సుజాత. ఈయన డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ. ఇద్దరూ అధికారపార్టీలోనే ఉన్నారు. పైగా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అనుంగ అనుచరులు. ఆయన ఆశీసులతోనే మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలు అధిరోహించారు. కొత్త పదవులు చేపట్టి నాలుగు నెలలు అయ్యిందో లేదో అప్పుడే పొరపచ్చాలు వచ్చేశాయి. ఒంగోలు అభివృద్ధిలో కలిసి సాగాల్సిన మేయర్, డిప్యూటీ మేయర్లు ఎడముఖం.. పెడముఖంగా మారిపోయారు. వీరి మధ్య మొదలైన విభేదాలే ఒంగోలు వైసీపీని వేడెక్కిస్తున్నాయి.మేయర్ సుజాతపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేశారు డిప్యూటీ మేయర్ సూర్యనారాయణ. దీంతో రెండు వర్గాలను పిలిచి మంత్రి బాలినేని పంచాయితీ చేశారట. కానీ ఎవరూ వెనక్కి తగ్గే పరిస్థితి లేకపోవడంతో సమస్య ఆయనకు తలనొప్పిగా మారినట్టు చెబుతున్నారు. మున్సిపాలిటీగా ఉన్న ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిన 8 ఏళ్ల తర్వాత తొలిసారిగా మొన్ననే ఎన్నికలు జరిగాయి. ఛైర్‌పర్సన్ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో సుజాతకు ఛాన్స్ ఇచ్చారు మంత్రి. డిప్యూటీ మేయర్ సూర్యనారాయణ కూడా బాలినేనికి గట్టి ఫాలోవరే. మేయర్, డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టే సమయంలో కలిసికట్టుగా ఒంగోలు అభివృద్ధికి కృషి చేస్తామని ఇద్దరూ హామీ ఇచ్చారు. వారి మాటలు.. చేతలు చూసి.. ఒంగోలుకు మహర్దశ పట్టుకుందని భావించారు పార్టీ కేడర్. కానీ.. నాలుగునెలలకే రాజకీయం మారిపోయింది. మేయర్, డిప్యూటీ మేయర్‌లకు అస్సలు పడటం లేదు. పోస్టింగ్‌లు, పనుల్లో మేయర్ ప్రత్యేకంగా పర్సనల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారన్నది సూర్యనారాయణ ఆరోపణ. దీనికి సంబంధించి కొన్ని వీడియోలు బయటకు రావడంతో మేయర్ భగ్గుమంటున్నారట. నేరుగా మంత్రి దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేశారట సుజాత. విషయం తెలుసుకున్న డిప్యూటీ మేయర్ కూడా మంత్రి దగ్గరకు వెళ్లి పోటాపోటీగా ఫిర్యాదు చేశారట. అప్పటి నుంచి మొదలు ప్రతి అంశంలో ఇద్దరి నుంచీ మంత్రికి ఫిర్యాదులు వెళ్తూనే ఉన్నాయట.ప్రకాశం జిల్లా వైసీపీలో గ్రూప్ పాలిటిక్స్‌తో సతమతం అవుతున్న మంత్రి బాలినేనికి.. ఒంగోలు మేయర్, డిప్యూటీ మేయర్ పంచాయితీ తలనొప్పిగా మారిందట. కేడర్ కూడా రెండు వర్గాలుగా విడిపోయి వైరిపక్షాలుగా తగువులు పెట్టుకుంటున్నారట. మరి.. అనుచరుల మధ్య రేగిన ఈ సమస్య రచ్చ రంబోలా కాకుండా బాలినేని ఏ విధంగా పరిష్కరిస్తారో చూడాలి.

# వెలగపూడికి వైసీపీ మార్క్ స్కెచ్



విశాఖపట్టణం,జూలై 20, :విశాఖ తూర్పులో హ్యాట్రిక్ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుని ఓడించడానికి వైసీపీ పక్కా స్కెచ్ వేసుకుని మరీ ముందుకు వెళ్తోంది అంటున్నారు. వెలగపూడి మీద గట్టి సామాజిక అస్త్రమే ప్రయోగించారు. యాదవ సామాజికవర్గానికి చెందిన అక్రమాని విజయనిర్మలను 2019 ఎన్నికలలో చివరి క్షణాన అక్కడ పోటీకి దింపి వెలగపూడి రామకృష్ణ మెజారిటీని సగానికి సగం తగ్గించిన వైసీపీ ఈసారి మాజీని చేయడం ఖాయమని అంటున్నారు. విజయనిర్మలకు ఏకంగా అతి పెద్ద పదవిని ఇచ్చి జగన్ వెలగపూడి మీదకు వదిలారు. దాదాపుగా అయిదు జిల్లాలకు విస్తరించి ఉన్న వీఎమ్మార్డీయే చైర్ పర్సన్ గా ఆమెను నియమించి అందరికీ ఆశ్చర్యపరచారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు ఆమె కొనసాగనున్నారు.విశాఖ పాలనా రాజధాని కాబోతోంది. దాంతో పాటు విశాఖ మేయర్ పీఠాన్ని యాదవ సామాజిక వర్గానికి జగన్ ఇచ్చారు. ఇపుడు వీఎమ్మార్డీయే పదవిని కూడా అదే సామాజిక వర్గానికి ఇచ్చారు. ఆ విధంగా అతి పెద్ద సామాజికవర్గాన్ని జగన్ బాగానే దువ్వుతున్నారు. విశాఖ అంతటా ఈ సామాజికవర్గమే ఉంది. తూర్పులో అయితే నూటికి ఎనభై శాతం వారే ఉంటారు. కమ్మ సామాజిక వర్గానికి చెందినవెలగపూడి రామకృష్ణ వారిలో అనైక్యతను ఆసరాగా చేసుకుని ఇప్పటిదాకా గెలుస్తూ వస్తున్నారు. ఇపుడు మాత్రం అలా కాదు. జగన్ తూర్పునే టార్గెట్ చేశారు. మేయర్, వీఎమ్మార్డీయే పదవులు రెండూ కూడా తూర్పుకే ఇచ్చి అక్కడ భారీ రాజకీయ మార్పును ఆయన కోరుతున్నారు. భీ విలీ మునిసిపాలిటీకి వైఎస్ చైర్మన్ గా గతంలో పనిచేసిన అక్రమానికి పరిపాలనా అనుభవం ఉంది. పైగా మంచి వక్త. ఆమె దూకుడుగా రాజకీయం చేస్తారు. ఈ మధ్య జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో తూర్పులో మొత్తం పదిహేను వార్డులకు గానూ ఏకంగా పదకొండు వైసీపీకి గెలిపించి ఆమె రికార్డు బద్ధలు కొట్టారు. వెలగపూడి రామకృష్ణ హవాకు అలా బ్రేకులు వేశారు. దానికి బహుమానంగానే ఆమెకు ఈ సమున్నత పదవి వరించింది అంటున్నారు. రానున్న రోజుల్లో ఈ పదవితో విజయనిర్మల జోరు చేస్తే విశాఖ తూర్పులో వెలగపూడి రామకృష్ణ అసలు తట్టుకోలేరు అన్న మాట అయితే ఉంది. ఇప్పటికే క్యాడర్ అక్రమానిని కాబోయే ఎమ్మెల్యే అని కీర్తిస్తున్నారు. ఆమె పట్ల జగన్ కూడా పూర్తి నమ్మకం ఉంచుతున్నారు. ఆయన ఇచ్చిన టార్గెట్లను సక్సెస్ ఫుల్ గా ఛేదిస్తూ విజయనిర్మల కూడా పార్టీలో మంచి జనాదరణ పొందుతున్నారు. ఆమెకు విజయసాయిరెడ్డి అండదండలతో పాటు, జగన్ ఆశీస్సులు కూడా ఉన్నాయని వైసీపీ పెద్ద నాయకులు కూడా భావిస్తున్నారు. మరి విశాఖలో బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడమే కాదు, మహిళలకు పదవులు ఇవ్వడం ద్వారా జగన్ తనదైన సోషల్ ఇంజనీరింగ్ తో టీడీపీ కంచుకోటలను చిత్తు చేస్తున్నారు. దాంతో వెలగపూడి రామకృష్ణ లాంటి వారు ఈసారి ఈ సమీకరణల దెబ్బకు బలి కాక తప్పదని అంటున్నారు. విశేషమేంటి అంటే విఎమ్మార్డీయే తొలి మహిళా చైర్ పర్సన్ గా విజయనిర్మలని ఎంపిక చేయడం. మొత్తానికి జగన్ మార్క్ పాలిట్రిక్స్ తో టీడీపీ బిగ్ ట్రబుల్ ఫేస్ చేస్తోంది.

# ఆ వర్గానికి పదవులు దూరమా..?

విజయవాడ, జూలై 20, : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులాల విషయం తరచూ ప్రస్తావనకు వస్తోంది. ఆ మాటకు వస్తే సీఎం జగన్ ఎన్నికలకు ముందు నుంచే టీడీపీ ప్రభుత్వంలో కమ్మలకే అన్ని పదవులు కట్టబెట్టేసి.. మిగిలిన కులాలను తీవ్రంగా అన్యాయానికి గురి చేస్తున్నారంటూ ఆ కులాన్ని ప్రధానంగా టార్గెట్ చేసుకుంటూ వచ్చారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కూడా అమరావతి రాజధాని కేవలం కమ్మ కులం కోసమే బాబు ఏర్పాటు చేశారని విమర్శలు చేయడంతో పాటు చివరకు నిమ్మగడ్డ రమేష్ ఇలా ఏ కమ్మ అధికారిని అయినా కులం పేరుతోనే టార్గెట్ చేస్తూ వచ్చారు.ఇక ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల మేయర్, మునిసిపల్ చైర్మన్ల విషయంలోనూ కమ్మలను పూర్తిగా పక్కన పెట్టేశారు. ఒక్క మేయర్ పదవి కూడా కమ్మ వర్గానికి ఇవ్వలేదు. రాజధాని పరిధిలో కమ్మ వర్గ ప్రాబల్యం ఎక్కువుగా ఉన్న విజయవాడ, గుంటూరు రెండు జనరల్ వర్గానికి రిజర్వ్ అయినా కూడా జగన్ గుంటూరు కాపులకు, విజయవాడ బీసీ మహిళకు కేటాయించి షాక్ ఇచ్చారు. ఇక ఇప్పుడు నామినేటెడ్ పదవుల్లో కూడా కమ్మలను పూచిక పుల్లల్లా తీసేసినట్టే లిస్ట్ చెపుతోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, మహిళలకు భారీ స్థాయిలో పదవులు ఇచ్చానని చెప్పుకున్న జగన్, వైసీపీ ప్రభుత్వ పెద్దలు, రెడ్లు, కాపులకు భారీగా పెద్దపీట వేశారు.ఇక కమ్మలకు ఇచ్చిన నాలుగు పదవులు వేళ్లమీద లెక్కపెట్టేసేలా ఉన్నాయి. కృష్ణా జిల్లాకు చెందిన మాజీ జడ్పీటీసీ తాతినేని పద్మావతికి ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు పదవి కట్టబెట్టారు. ఆమె 2014 ఎన్నికల్లో పెనమలూరు సీటు ఆశించారు. జగన్ హామీ ఇచ్చి కూడా సీటు ఇవ్వలేదు. ఇక అదే జిల్లాకు చెందిన తుమ్మల చంద్రశేఖర్ రావుకు ఏపీ కమ్మ వెల్ఫేర్ డవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఈ పదవి ఎలాగూ కమ్మలకు ఇవ్వడం మినహా గత్యంతరం లేదు. ఇక ప్రకాశం జిల్లా అద్దంకి వైసీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణ చైతన్యకు ఎవ్వరికి పేరు కూడా పెద్దగా తెలియని శాప్‌నెట్ చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఇది ఏపీ విద్యా మంత్రిత్వ శాఖ కంట్రోల్ లో ఉంటుంది. అద్దంకిలోనే పార్టీని నడిపించలేని కృష్ణ చైతన్యకు ఈ పదవిలో వెలిగేది కూడా ఉండదు.ఇక గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ డవలప్‌మెంట్ చైర్మన్ పదవి గన్నమని జనార్ధన్ రావుకు ఇచ్చారు. అసలు విశాఖలో కమ్మ ఎంపీ ఉంటేనే ఏం చేసే పరిస్థితి లేదు. ఇక ఇప్పుడు ఆయనకు ఈ పదవి ఇచ్చినా చేసేదేం ఉండదు అన్నది తెలిసిందే. ఇక జిల్లా స్థాయి పదవుల్లో కృష్ణా జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవిని తన్నీరు నాగేశ్వరరావుకు, ప్రకాశం డీసీఎంఎస్ చైర్మన్ పదవిని పరుచూరు ఇన్‌చార్జ్ రావి రామనాథం బాబు భార్య రావి పద్మావతికి ఇచ్చారు.

## థర్డ్‌వేవ్ వస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: జగన్

(మొదటి పేజీ తరువాయి)

సబ్‌సెంటర్ల వరకు టెలీమెడిసిన్ సేవలు, ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులో ఉండాలి

అప్పుడే వారితో పీహెచ్‌సీల వైద్యులు కూడా వీసీ ద్వారా అందుబాటులోకి వస్తారు

కోవిడ్ ఆంక్షల్లో భాగంగా మరో వారం రోజుల పాటు నైట్ కర్ఫ్యూ కొనసాగించాలి

రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు

కోవిడ్ ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలి

జనసమూహాలపై ఆంక్షలు కొనసాగుతాయి

ప్రైవేటు ఆసుపత్రులు ఆక్సిజన్ (పీఎస్‌ఏ) ప్లాంట్లు

50 పడకలు దాటి ఉన్న ప్రతి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు ఏర్పాటు విషయంలో పురోగతిని అడిగి తెలుసుకున్న సీఎం

జిల్లా కలెక్టర్లు సంబంధిత జిల్లాల్లో ప్రైవేటు ఆస్పత్రులకు ఆదేశాలు ఇచ్చారన్న అధికారులు

ఈ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం ఇన్సెంటివ్ ఇస్తున్నామని స్పష్టం చేసిన సీఎం

కోవిడ్ 19 నియంత్రణ చర్యలు, వ్యాక్సినేషన్, థర్డ్ వేవ్ సన్నద్ధతపై సీఎంకు వివరాలందించిన అధికారులు

యాక్టివ్ కేసులు 24,708

పాజిటివిటీ రేటు 2.83 శాతం

3 కంటే తక్కువ పాజిటివిటీ రేటు ఉన్న జిల్లాలు 8

3 నుంచి 5 మధ్యలో పాజిటివిటీ రేటు ఉన్న జిల్లాలు 5

రికవరీ రేటు 98.05 శాతం

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న బెడ్లు 94.19 శాతం

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న బెడ్లు 76.07 శాతం

13వ దఫా ఫీవర్ సర్వే కూడా పూర్తయింది.

104 కాల్ సెంటర్‌కు వస్తున్న రోజువారీ కాల్స్ 1000 లోపు

బ్లాక్ ఫంగస్

తగ్గుముఖం పట్టిన బ్లాక్ ఫంగస్ కేసులు

గత వారంలో నమోదైన కేసులు 15

మొత్తం కేసులు 4075

చికిత్స పొందుతున్నవారు 863

వ్యాక్సినేషన్

మొత్తం వ్యాక్సినేషన్ పూర్తయినవారు 1,41,42,094

సింగిల్ డోసు పూర్తయినవారు 1,00,34,337

రెండు డోసులు పూర్తయినవారు 41,07,757

## ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని టాటా పవర్ ఎనర్జీ, ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వచ్చేనెల 16కు కోర్టు వాయిదా వేసింది. కాగా, 400 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను వ్యవసాయానికి ఇవ్వడానికి గతేడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే.

## విజయనిర్మలను అటు..ఇటు వాడేస్తున్నారు..

విశాఖపట్టణం, జూలై 20, :విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకమైన వీఎమ్మార్డీయే చైర్ పర్సన్ పదవి ఉంది. ఇది ఏకంగా అయిదు జిల్లాలకు విస్తరించిన పదవి. క్యాబినేట్ ర్యాంక్ హోదా కలిగిన ఈ పదవిని జగన్ విశాఖ తూర్పు నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్న అక్రమాని విజయనిర్మలకు ఇచ్చారు. ఆమెకు ఈ పదవి దక్కడం అంటే జాక్ పాట్ కిందనే లెక్క. విశాఖ ఏపీలోనే మెగా సిటీ. అటువంటి సిటీ మాస్టర్ ప్లాన్ డిజైన్ చేయడంతో కీలకమైన పాత్ర పోషించే వీఎమ్మార్డీయే చైర్ పర్సన్ అంటే ఆషామాషీ పదవి కాదని కూడా చెబుతున్నారు. చిత్రమేంటి అంటే ఎందరో మహామహులు ఈ పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు చేశారు కానీ చివరికి జగన్ అక్రమాని విజయనిర్మలకు ఈ కీలకమైన పదవిని అప్పగించారు.బీసీలకు ఈ పదవిని ఇచ్చామని వైసీపీ ఆర్భాటంగా చెప్పుకుంటోంది. విశాఖలో ఉన్న యాదవ సామాజికవర్గం కూడా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో బ్రాహ్మణ సామాజికవర్గం నేతలు కూడా జగన్ తమ కులానికి సముచితమైన న్యాయం చేశారని అంటున్నారు. గతంలో ఈ పదవిని బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ద్రోణంరాజు శ్రీనివాస్ కి ఇచ్చారు. ఇపుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ జగన్ అక్రమాని విజయనిర్మలకు ఇచ్చారని వారు కొనియాడుతున్నారు. మరి ఒకే మహిళ రెండు సామాజిక వర్గాలకు ఎలా ప్రాతినిధ్యం వహిస్తుంది అంటే ఇక్కడే ఉంది కిటుకు అంటున్నారు.అక్రమాని విజయనిర్మల బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు. ఆమె యాదవ సామాజిక వర్గానికి చెందిన అక్రమాని వారి ఇంటి కోడలు అయ్యారు. అలా ఆమె యాదవ సామాజిక వర్గానికి చెందిన ఇంటి కోడలిగా ఉన్నారు. అయితే రెండేళ్ల క్రితం విశాఖ తూర్పు ఎమ్మెల్యే సీటుని అక్రమాని విజయనిర్మలకు ఇచ్చినపుడు ఆమెను బ్రాహ్మణ కోటాలోనే ఎంపిక చేశామని అధినాయకత్వం చెప్పుకుంది. అలాగే బ్రాహ్మణ నాయకులు కూడా ప్రచారం కూడా చేశారు. ఏపీలో బ్రాహ్మణులకు నాలుగు సీట్లు జగన్ ఇచ్చారూ అంటూ అక్రమాని విజయనిర్మల టికెట్ ని కూడా అందులో కలిపేశారు. ఇపుడు నామినేటెడ్ పోస్టు దగ్గరకు వచ్చేసరికి బీసీలకు న్యాయం చేశామని వైసీపీ పెద్ద నాయకులు అంటున్నారు.మరి ఈ విషయంలో నిజంగా చూస్తే కనుక అక్రమాని విజయనిర్మల బ్రాహ్మిన్ అనే అంటున్నారు. బీసీల కోటాలో ఈ సమున్నత పదవిని ఇవ్వలేదని కూడా సొంత పార్టీలోనూ బయటా కూడా విమర్శలు ఉన్నాయి. మొత్తానికి చూసుకుంటే అక్రమాని విజయనిర్మల రెండు సామాజికవర్గాలకు ప్రాతినిధ్యం వహించడం వల్ల పార్టీకి ప్లస్ నా మైనస్ నా అన్నదే నేతలకు అర్థం కావడం లేదుట. ప్లస్ కనుక అయి ఉంటే బ్రాహ్మణులు, యాదవులు ఎక్కువగా ఉన్న విశాఖ తూర్పులో అక్రమాని విజయనిర్మల తప్పకుండా ఎమ్మెల్యేగా నాడే గెలిచేవారు కదా అన్న మాట కూడా ఉంది. మొత్తానికి ఒకందుకు జగన్ ఈ పదవి ఇస్తే మరొకందుకు అన్నట్లుగా ఆయా సామాజిక వర్గ నేతలు ఎవరికి తోచిన రీతిన వారు ప్రచారాన్ని చేస్తున్నారు అంటున్నారు.



## వాహన దారులకు చాక్లెట్లు, పూలు అందజేసిన ట్రాఫిక్ పోలీసులు

మచిలీపట్నం (ప్రజాపాలన) : మచిలీపట్నం స్థానిక కోనేరు సెంటర్లో ట్రాఫిక్ పోలీసులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ప్రస్తుత కోవిడ్ పరిస్థితులలో వాహనదారులు హెల్మెట్, మాస్కు, సీట్ బెల్టు ధరించని వారికి అవగాహన కార్యక్రమాన్ని ప్రజల మన్ననలు పొందారు. కృష్ణా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు బందరు ట్రాఫిక్ డి.ఎస్.పి. భరత్ మాతాజీ ఆధ్వర్యంలో మచిలిపట్నం కోనేరు సెంటర్ లో ద్విచక్ర వాహనదారులకు మరియు ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించిన వాహన దారులకు మరియు యూనిఫామ్ సీట్ బెల్ట్ ధరించిన డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై రాజేష్ గులాబీ పువ్వులు మరియు చెక్లెట్స్ఇచ్చి అభినందించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడం కాకుండా వారికి పువ్వులు మరియు చెక్లెట్స్ఇచ్చి మొదటి తప్పిదం గా హెచ్చరించి అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా మాస్కులు దరించి వాహనాలను నడపాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ పోలీసులతో సహకరించాలని కోరారు.

## ప్రజలు నిర్భయంగా వ్యాక్సిన్ వేసుకోండి: నియోజకవర్గ సీనియర్ నాయకులు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి"



ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్:- ఎమ్మిగనూరు ప్రజలు అపోహాలు వీడి నిర్భయంగా కోవిడ్ వ్యాక్సిన్ ను వేసుకోవాలని నియోజకవర్గ సీనియర్ నాయకులు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు కోరారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామ సచివాలయం నియోజకవర్గ సీనియర్ నాయకులు "ఎర్రకోట జగనన్న" గారు కోవిడ్ వ్యాక్సిన్ రెండవ డోస్ టీకాను వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమని ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాక్సిన్ రెండు డోసులుగా వేసుకోవాలని దింతో రోగనిరోధక శక్తి పెరిగి వైరస్ ధరి చేరదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు మస్కు, భౌతిక దూరం పాటించాలన్నారు. కారోనా ను తరిమి కొడదాం.. నిర్లక్ష్యం వద్దు.. ఆర్యోగ్యమే ముద్దు అన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయం ఎ.ఎన్.ఎమ్ ఆదిలక్ష్మీ గారు, సచివాలయం సిబ్బంది మరియు వాలెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ఆకలి కేకలు.. 6వారాలుగా డబ్బులు లేవ్:వీరంకి వీరాస్వామి



నందిగామజులై20ప్రజాపాలన:ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీలకు సకాలం లో చేలించటం లో జాప్యం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బి.సి. సంక్షే మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరంకి వీరాస్వామి విమర్శించారు6 వారాలు గా కూలి చెల్లించక పోవ డంతో ఆకలి కేకలు వినిపిస్తున్నాయని వ్యవసాయ పనులు కూడా పూర్తిగా ప్రారంభం కాకచేసినా ఉ పాధి పనులుకు డబ్బులు రాక ,ఉపాధి కూలీలు ఆర్థిక ఇ బ్బందులు పడుతున్నారనీ, అయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారుగారూ893 కోట్లు ఉపాది నిధులు పెండింగులో ఉ న్నాయనిరాష్ట్రంలో ప్రస్తుతం 94.04 లక్షల మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారని, పేర్కొన్నారుకేంద్రం నుంచీ వస్తున్న ఉ పాధి నిధులను, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వై .స్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు మ ళ్లించటం వలనే ఈ జాప్యం జరుగుతోందనిఆరోపిం చారుఉపా ధి హామీ పనులు చేసే కూలీలు కుటుంబ పోషణ కు అప్పులు చేస్తున్నారని ప్రభుత్వంఇప్పటికై నా స్పందిం చి ఉపాదికూలీల డబ్బులు చెల్లించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.

## తంగిరాల సౌమ్యని చిరుమామిళ్ళ కృష్ణ మర్యాదపూర్వక కలయిక

నందిగామజులై20ప్రజాపాలన:విజయవాడ పార్లమెం ట్1 తెదేపా ప్రధాన



కార్యదర్శిగా నియమితులైన చి రుమామిళ్ళ కృష్ణ మంగళ వా రం ఉ దయం మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌ మ్యని ఆమె కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది ఈ సందర్భంగా సౌమ్య చిరుమా మిళ్ళ కృష్ణకి అభి నందనలు తెలియజేశారు.

## అరెస్టులు అప్రజాస్వామికం : గానిగ బాషా

### ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరితే నిర్బంధిస్తారా : జనసేన



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:-ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ యువకులకు శాపంగా మారిందని ఉ ద్యోగాలతో కూడిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలోని ఉపాధి కల్పన కార్యాలయాల ముందు శాంతియుత వినతిపత్రాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకొని అరెస్టులు చేయించడం అప్రజాస్వామికం అని జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా పేర్కొన్నారు, ఈ సందర్భంగా గానిగ బాషా మాట్లాడుతూ గోనెగండ్ల మండల పరిధిలోని జనసేన కార్యకర్తలు వెళ్తున్నారనే సమాచారంతో అరెస్టులు చేసి నిర్బంధించడం భావ్యం కాదన్నారు, ఎందరో నిరుద్యోగ యువత ప్రభుత్వం విడుదల చేసే జాబ్ క్యాలెండర్ మీద ఎన్నో ఆశలు పెంచుకుంటే చివరకు వారి ఆశలపై ప్రభుత్వం నిరు చల్లిందని అన్నారు, అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి అదిగో ఇదిగో అంటూ వాయిదాల రూపంలో విడుదలచేసిన జాబ్ క్యాలెండర్ లో కేవలం 10 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు, నిరుద్యోగ యువత భవిష్యత్ కోసం శాంతియుతంగా చేపట్టే కార్యక్రమాలకు నిబంధనలతో నిర్బంధాలు అరెస్టులతో గొంతు నొక్కి నిలువరించడం సాధ్యం కాదని ప్రభుత్వం నిరోద్యోగులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని తెలిపారు,





## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

తిరుపతిజులై20ప్రజాపాలన:కుటుంబ సమేతంగా క లియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంక టే శ్వరస్వామి వారిని ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భా మరియు వారికుటుంభసభ్యులు దర్శి%శీ%చుకున్నా రువారితోబాటుగా యమ్మెల్సీతోటత్రిమూర్తులు, మరి యు పారిశ్రామిక వేత్త శ్రీ.సామినేనిరవిచంద్.దర్శిం చు కున్నవారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఆలయపూ జారులు శాలువాకప్పి ఘనంగా సత్కరించి తీర్థ ప్ర సాదాలిచ్చి పంపించారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS

వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING

సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్

సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 21, జులై 2021**

# రాహుల్ భావదారిద్ర్యం

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వైఖరి చూస్తుంటే నృత్యం చేయలేని నర్తకి రంగస్థలాన్ని తప్పుపట్టినట్లు కనపడుతోంది. ఇటీవల పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటే భయపడేవారు కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో చేరాలని ఉచిత సలహా నిచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాజకీయ పార్టీ కాదు. ఆర్ఎస్ఎస్ అనేది హిందూ సంస్కృతిని, సంప్రదాయాలను హిందూసమాజాన్ని పరిరక్షించాలని, ప్రధానంగా జాతి నిర్మాణాన్ని ఆకాంక్షిస్తుంది. ఆర్ఎస్ఎస్ అంటే ఏమాత్రం కనీస జ్ఞానం లేకుండా రాహుల్ గాంధీ మాట్లాడడం ఆయన భావదారిద్ర్యానికి, అవివేకానికి నిదర్శనం. 1934లో వార్ధాలో ఆర్ఎస్ఎస్ శిబిరాన్ని సందర్శించిన జాతిపిత మహాత్మాగాంధీ నుంచి 2018లో నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ వరకు ఆ సంస్థను ఏ విధంగా అర్థం చేసుకున్నారో తెలుసుకుంటే రాహుల్ ఇలా మాట్లాడేవాడు కాదు. కాంగ్రెస్‌కు ఎలాంటి సైద్ధాంతిక భూమిక లేదు. అవసరార్థ రాజకీయాలను అది అవలంభిస్తుంది. అది ప్రజలను కులాలుగా, మతాలుగా విడదీస్తుంది. అరాచక, విచ్ఛిన్నకర శక్తులన్నిటితో చేతులు కలుపుతుంది. హిందూ ఓట్ల కోసం అయోధ్యలో రామమందిర నిర్మాణానికి శిలాన్యాస్‌ను అనుమతించిన తన తండ్రి రాజీవ్ గాంధీయే అయోధ్య నుంచి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన విషయం రాహుల్ గాంధీకి తెలియనిది కాదు. అదే రాజీవ్ గాంధీ ముస్లింలను బుజ్జగించేందుకు సుప్రీంకోర్టు తీర్పును పార్లమెంట్ ద్వారా బుట్టదాఖలు చేయించి ముస్లిం మహిళలకు అన్యాయం చేసిన విషయం కూడా ఆయనకు తెలిసే ఉంటుంది. 2014లో విశ్వసనీయ నేతగా నరేంద్రమోదీ ఆవిర్భవించిన తర్వాత ప్రజలు భారతీయ జనతాపార్టీని అఖండమైన మెజారిటీతో ఆదరించారు. అప్పటి నుంచి కాంగ్రెస్ అంతిమ దశ ఆరంభమైంది. 2014లో 282 సీట్లు గెలుచుకున్న బిజెపి సంఖ్యాబలం 2019లో 303కి పెరిగింది. నిజానికి బిజెపి ప్రాభవాన్ని కాంగ్రెస్ నేతలు 2013 నుంచే గమనించడం ప్రారంభించారు. బిజెపి ఘనవిజయం సాధించనున్నదని తెలిసిన కాంగ్రెస్ నేతలు బిజెపికి అప్పటి నుంచే వలస రావడం ప్రారంభించారు. యుపిఏ ప్రభుత్వంలో జౌళి మంత్రిగా ఉన్న రావు ఇంద్రజిత్ సింగ్, కాంగ్రెస్ లోక్‌సభ ఎంపి జగదంబికా పాల్ 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజెపిలో చేరారు. వారే కాదు, ఎందరో మాజీ కేంద్ర మంత్రులు, రాజ్యసభ, లోక్‌సభ సభ్యులు, కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు పెద్ద సంఖ్యలో బిజెపి పట్ల ఆకర్షితులయ్యారు. మాజీ విదేశాంగ మంత్రి ఎస్ఎం కృష్ణ, నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌లో ఉన్న రావు బీరేంద్రసింగ్, మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో ఉండి రాజ్యసభలో పార్టీ చీఫ్ విప్‌గా ఉన్న భువనేశ్వర్ కలితా, రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో ఉన్న జ్యోతిరాదిత్య సింధియా మాత్రమే కాదు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా, గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించిన వృద్ధనేత ఎన్‌డి తివారీ వరకు బిజెపిలో తమ భవిష్యత్‌ను చూసుకున్నారు. వీరే కాదు, యుపిసిసి అధ్యక్షురాలిగా ఉన్న రీటా బహుగుణ, ఉత్తరాఖండ్‌లో మాజీ ముఖ్యమంత్రి విజయ్ బహుగుణ, మాజీ స్పీకర్ యశ్‌పాల్ ఆర్య, కేంద్రమంత్రి సత్పాల్ మహరాజ్, ఛత్తీస్‌గఢ్ పిసిసి అధ్యక్షుడు రాందాల్ ఉయికే, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బిరెన్‌సింగ్, అరుణాచల్‌ప్రదేశ్ మాజీ నేత ప్రేమాఖండు, అస్సాం మాజీ పీసీసీ నేత హిరణ్య భువన్, మాజీ కేంద్ర మంత్రి కృష్ణ తీరథ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బరా?సింగ్, కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి టామ్ వడక్కన్‌తో పాటు ఎందరో కాంగ్రెస్ ప్రముఖులు తమ పార్టీకి భవిష్యత్ లేదని తెలుసుకుని బిజెపిలో చేరారు. కొద్ది రోజుల క్రితం అస్సాం ముఖ్యమంత్రిగా ఎంపికైన హిమంత బిశ్వ శర్మ కాంగ్రెస్‌లో ఒకప్పుడు అత్యంతాదరణ గల యువ నాయకుడు. 80 ఏళ్లు దాటిన తరుణ్ గొగోయ్ కన్నా హిమంత బిశ్వ శర్మకు జనంలోనూ, మెజారిటీ ఎమ్మెల్యేలలోనూ ఆదరణ ఉన్నదని తెలిసినప్పటికీ ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అనేక సార్లు ఢిల్లీ పిలిచి అతడిని అవమానించింది. ఒక సందర్భంలో రాహుల్ గాంధీ అతడిని పిలిచి తన కుక్కతో ఆడుకుంటూ కాలక్షేపం చేస్తూ విస్మరించాడని, అయిదు నిమిషాల తర్వాత 'నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో.. మళ్లీ నా దగ్గరికి రాకు' అని చెప్పాడని ఢిల్లీ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ తన పుస్తకంలో రాశారు. ఆ తర్వాత హిమంత బిశ్వ శర్మ బిజెపిలో చేరి తన శక్తిని పూర్తిగా కేంద్రీకరించి పార్టీ కోసం పని చేసి రెండోసారి బిజెపి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు బిజెపి అస్సాం ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదని పార్టీలో ముఖ్యమైన నేతలు కూడా గ్రహించినందువల్లే జ్యోతిరాదిత్య, హిమంత బిశ్వ శర్మ లాంటి అనేకమంది బిజెపిలో చేరారు. ఈ విషయం రాహుల్‌కు ఇంకా అర్థం కావడం లేదు. తన అసమర్థ నాయకత్వం, ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులను గమనించకపోవడం, ప్రజల నిజమైన సమస్యలను తెలుసుకోలేక పోవడం, ఎందరో సమర్థులైన నాయకులున్నా, కాంగ్రెస్ ఒక కుటుంబ పార్టీ కావడం వల్లే ఇవాళ ఆ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్న విషయం స్పష్టమవుతోంది. అందువల్ల రాహుల్ గాంధీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను నిందించడం పూర్తిగా అర్థరహితం. విచిత్రమేమంటే ఇలాంటి అసమర్థ నేతను కాంగ్రెస్ పార్టీ వదుల్చుకోలేకపోతుంటే, నరేంద్రమోదీని ఎదుర్కోవడానికి ఏ విధంగా ప్రత్యామ్నాయం రూపొందించాలో పలు ప్రాంతీయ పార్టీలు తేల్చుకోలేక పోతున్నాయి. రెండుసార్లు లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ కనీసం పది శాతం సీట్లు కూడా సాధించకుండా ప్రతిపక్ష హోదా కూడా పొందలేకపోయిందని వారికి తెలిసినప్పటికీ నాయకత్వం మార్చుకొమ్మని వారు పుత్రప్రేమలో ఉన్న సోనియాగాంధీకి చెప్పలేకపోతున్నారు. మోదీ అధికారంలో వచ్చినప్పటి నుంచీ పార్లమెంట్ జరిగిన ప్రతిసారీ ప్రతిపక్షాలు సమావేశాలను అడ్డుకునేందుకు విశ్వయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాల మొదటి రోజు కొత్తగా పునర్వ్యవస్థీకరించిన మంత్రివర్గ సభ్యులను ప్రధానమంత్రి పరిచయం చేయకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయి. అత్యధిక సంఖ్యలో తాను ఓబీసీలను, ఎస్‌సి, ఎస్‌టి, మహిళలను మంత్రివర్గంలో తీసుకుంటున్నానని ప్రధానమంత్రి చెబుతున్నా వారు వినిపించుకోలేదు. మంత్రివర్గ సభ్యుల పరిచయాన్ని కూడా అడ్డుకోవడం ఇది చరిత్రలో మొదటి సారి. అంతేకాదు ప్రతిపక్షాల వైఖరితో ఆయా వర్గాలపై వారికి ఎంత గౌరవం ఉన్నదో, మోదీ ఆయా వర్గాల అభిమానాన్ని చూరగొన్నందుకు వారికెంత అక్కసు ఉన్నదో అర్థమవుతోంది. మోదీ ప్రభుత్వానికి కావల్సింది భారతదేశ పునర్నిర్మాణం కోసం అవసరమైన చర్యలను పార్లమెంట్ ద్వారా చేపట్టడం. కాని ప్రతిపక్షాల లక్ష్యం పార్లమెంట్‌ను స్తంభింపచేసి మోదీ నిర్మాణాత్మక చర్యల్ని అడ్డుకోవడం. కాని అర్జునుడి గురి లక్ష్యం వైపే ఉన్నట్లుగా మోదీ ప్రభుత్వం తాము అనుకున్నవి సాధించేవరకూ, ప్రజలకు అభివృద్ధి ఫలితాలు అందేలా చేసేంతవరకూ విశ్రమించే ప్రసక్తి లేదు.

# 'టెక్నో సమ్రాట్'గా అవతరిద్దాం

చైనా ఇటీవల కుజ గ్రహం పైకి ఒక వ్యోమనౌకను విజయవంతంగా ప్రయోగించింది. సూర్యునిలో ఉండే ఉష్ణోగ్రతలకు సమస్థాయి ఉష్ణోగ్రతలను తమ ప్రయోగశాలల్లో సృష్టించడంలో చైనీస్ శాస్త్రవేత్తలు సఫలమయ్యారు. చైనా సొంతంగా అత్యాధునిక యుద్ధవిమానాలను తయారు చేసుకుంటోంది. ఇవి అసాధారణ విజయాలు, సందేహం లేదు. మరి వీటిని చైనా ఎలా సాధించగలిగింది? అధునాతన సాంకేతికతలను సృష్టించేందుకు భారీ మదుపులు చేయడం వల్లే ఆ విజయాలు సాధ్యమయ్యాయి. వైజ్ఞానిక, సాంకేతిక ప్రగతి సాధనలో చైనా కంటే మనం చాలావెనుకబడి ఉన్నామని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన ప్రభుత్వరంగ సంస్థల మొత్తం మార్కెట్ మూలధనీకరణ విలువ రూ. 20 లక్షల కోట్లు. మన ప్రభుత్వ వార్షిక మూలధన వ్యయాల (రూ. 5.5 లక్షల కోట్లు)కు ఇది నాలుగు రెట్లు అధికం. కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు యథావిధిగా కొనసాగడం తప్పనిసరి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇందుకొక ఉదాహరణ. ఇది దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ క్లియరింగ్ హౌజెన్‌ను నిర్వహిస్తోంది. వివిధ సంస్థల మధ్య ఉన్న పరస్పర రుణబాధ్యతలను లెక్కించి ఏయే సంస్థలు నికరంగా ఎంతెంత మొత్తాలను ఏయే సంస్థలకు చెల్లించాలో తేల్చి చెప్పే సంస్థే క్లియరింగ్ హౌజ్. మరొక ఉదాహరణ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్. ఇది దేశవ్యాప్తంగా పాఠశాలలను క్రమబద్ధీకరిస్తుంది ఇటువంటి ప్రభుత్వరంగ సంస్థలు ప్రభుత్వాలు మాత్రమే సమకూర్చగల ప్రజోపయోగ అంశాలను అనగా విద్య, ప్రజారోగ్యసేవలు, గ్రంథాలయాలు, వస్తుప్రదర్శన శాలలు మొదలైన వాటిని అందిస్తాయి. వీటిని సమకూర్చేవి మినహా ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ఏవీ అత్యావశ్యకమైనవి కావు. ఉదాహరణకు ఆర్థికవ్యవస్థకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎస్‌బిఐమినహా ఇతర ప్రభుత్వరంగ బ్యాంకులను సులువుగా ప్రైవేటీకరించవచ్చు. ఇందుకు ఏమాత్రం సంశయించనవసరం లేదు. చెప్పవచ్చిందేమిటంటే బ్యాంకింగ్ మొదలైన సేవలు అందించడంలో ప్రభుత్వం పాత్ర అనావశ్యకం. ఎందుకంటే వివిధ ఆర్థిక కార్యకలాపాలలో ప్రైవేట్ సంస్థలు అత్యంత సమర్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఆదరాన్ని పొందుతున్నాయి. క్లియరింగ్ హౌజెస్ నిర్వహణ, పాఠశాలల క్రమబద్ధీకరణ మొదలైన అనివార్య సేవలను అందించే ప్రభుత్వరంగ సంస్థలు మినహా మిగతా వాటిని ప్రైవేటీకరించడమే శ్రేయస్కరం. అలా చేయడం వల్ల రూ. 15 లక్షల కోట్లు సమకూరుతాయి. అత్యాధునిక సాంకేతికతల అభివృద్ధికి మదుపు చేసేందుకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. నవీన సాంకేతికతలతో మాత్రమే మనం ప్రపంచ ఆర్థికశక్తులతో పోటీ పడగలం. కొవిడ్-19 వాక్సిన్ ధరలో సగ భాగాన్ని ఆస్ట్రాజెనెకా, ఇతర కంపెనీలకు రాయల్టీగా చెల్లిస్తున్నామనే విషయాన్ని మనం విస్మరించకూడదు. కొవిడ్ వ్యాక్సిన్లను సృష్టించేందుకు భారీగా మదుపు చేసి ఉంటే ఇంత పెద్దమొత్తాలను విదేశీ కంపెనీలకు చెల్లించవలసిన అవసరం మనకు ఉండేది కాదు. ఇప్పటికైనా భారత ప్రభుత్వం వివిధ నవీన సాంకేతికతల అభివృద్ధికి తక్షణమే గణనీయంగా మదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఎఐ) వాటిలో మొదటిది. ఒక రోగికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని సమగ్రంగా ప్రాసెస్ చేసి, చికిత్స పద్ధతులను నిర్ణయించడంలో డాక్టర్లకు తోడ్పడేందుకు 'వాట్సన్' అనే ప్రాజెక్ట్‌ను ఐబిఎమ్ నిర్వహిస్తోంది. వివిధ ప్రత్యామ్నాయ చికిత్స పద్ధతులను డాక్టర్‌కు సమకూర్చి రోగికి సత్వర స్వస్థత కల్పించేందుకు ఎఐ ప్రోగ్రామ్స్ విశేషంగా తోడ్పడుతున్నాయి. వైద్యరంగంలో పురోగతికి మనం తప్పక ఎఐ అభివృద్ధి కోసం మదుపు చేయవలసి ఉంది. రెండోది ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి). కంపెనీల కార్యాలయాలు కంప్యూటర్ల ద్వారా మెరుగైన భద్రతను సమకూర్చుకోవచ్చు. చోరీ జరిగే అవకాశాల గురించి ముందస్తుగా హెచ్చరించడం ద్వారా ఆటోమెటిక్‌గా ద్వారాల మూసివేతకు, పోలీసులకు సమాచార మందించడానికి కంప్యూటర్లు తోడ్పడుతాయి. మూడోది జన్యుమార్పిడి సాంకేతికత. దీనితో మానవాళికి విశేష లబ్ధిని కల్పించేందుకు ఎంతైనా అవకాశముంది. అధిక దిగుబడుల నిచ్చే విత్తనాల సృష్టి ఇందుకొక నిదర్శనం. నాలుగవది ఆయుర్వేద, హోమియోపతి, యునాని మొదలైన సంప్రదాయక వైద్యవిధానాల ఆధునికీకరణ, అభివృద్ధికి విశేషస్థాయిలో మదుపులు చేయవలసిన అవసరముంది. అలోపతి వైద్యానికి అనేక పరిమితులు ఉన్నాయన్న సత్యం అంతకంతకూ రుజువు అవుతున్నందున సంప్రదాయ వైద్యాలను అభివృద్ధిపరచుకోవలసి ఉంది. అలోపతి వైద్యం యాంటీబయోటిక్స్‌ను ప్రతిఘటించే సూక్ష్మక్రిముల సంబంధిత అంటువ్యాధుల విజృంభణకు దారి తీస్తోంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని ఆఫ్రికన్ ఆదివాసీ వైద్యాలతో సహా ప్రత్యామ్నాయ వైద్యవిధానాల ఆధునికీకరణ, అభివృద్ధికి ప్రభుత్వం భారీనిధులను వెచ్చించడం చాలా ముఖ్యం. వాణిజ్య వ్యోమనౌకను ప్రయోగించేందుకు వర్జిన్ గెలాక్టిక్ అనే సంస్థ సంసిద్ధమవుతోంది. వివిధ దేశాలకు చెందిన అనేక ఉపగ్రహాలను వాణిజ్య ప్రాతిపదికన ప్రయోగించడంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇప్పటికే అనేక ఘనవిజయాలను సాధించింది. ఈ దృష్ట్యా వాణిజ్య వ్యోమనౌకలను ప్రయోగించేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రభుత్వరంగ సంస్థను ఏర్పాటు చేయాలి. ఇంకా పలు రంగాలలో నవీన సాంకేతికతలను అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెట్టవలసిన అవసరముంది. బ్యాంకులు, పౌర విమానయాన సంస్థలు, చమురు కంపెనీలు మొదలైన అప్రధాన ప్రభుత్వరంగ సంస్థలనుప్రభుత్వం సత్వరమే ప్రైవేటీకరణ చేయాలి.

# అచ్ఛే దిన్ కాదు ... తిప్పలు, అప్పులే !

ఏడేళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ఏం చేశారని అడిగితే...గతంలో యుపిఏ హయాంలో చేసిన అప్పులన్నింటినీ తీర్చారని గొప్పగా ప్రచారం చేశారు. ముందుగా కేంద్రం చేసిన అప్పుల గురించి చూద్దాం. ఏడు సంవత్సరాల కాలంలో రూ. 55 లక్షల కోట్ల దేశీయ అప్పును రూ. 117 లక్షల కోట్లకు పెంచారు. దీనికి విదేశీ అప్పును కూడా కలిపితే 2021 మార్చి ఆఖరుకు రూ. 121 లక్షల కోట్లు. వచ్చే ఏడాది అది రూ. 136 లక్షల కోట్లు అవుతుందని అంచనా. ఏం చేశారని అడగొద్దు. ఈ అప్పుకు ఏటా చెల్లించే భారీ వడ్డీ భారాన్ని కూడా జనమే భరించాలి. ఇవిగాక కుటుంబాల అప్పులు కూడా పెద్ద సమస్యగా మారుతున్నాయంటే అతిశయోక్తి కాదు. 2019-20లో ప్రతి వ్యక్తికి సగటున రూ. 34,304 అప్పు వుండగా 2020-21లో రూ. 52,273కు పెరిగింది. 2017-18లో మన జిడిపి లో గృహ రుణాలు 30.1 శాతం ఉండగా 2020-21లో 37.3 శాతానికి పెరిగాయి. కేంద్ర బడ్జెట్ పత్రాల ప్రకారం 2020-21లో జిడిపి విలువ రూ. 194.81 లక్షల కోట్లు. దీనిలో 37.3 శాతం అంటే రూ. 72.66 లక్షల కోట్ల అప్పు వున్నట్లు. దాన్ని జనాభాతో భాగిస్తే సగటు అప్పు తెలుస్తుంది. అయితే జిడిపిలో ఎగుడుదిగుళ్లు ఉన్నపుడు సంఖ్యలు మారుతుంటాయి. 2017-18లో తలసరి గృహ రుణం రూ. 29,385 వుంది. ఇప్పుడున్న దానితో పోల్చితే గత నాలుగు సంవత్సరాలలో 78 శాతం భారం పెరిగింది.

హోమ్ క్రెడిట్ ఇండియా అనే సంస్థ 7 నగరాల్లో ఒక సర్వే నిర్వహించింది. 2019లో అప్పు చేసేందుకు వంద కారణాల్లో 33 వినిమయ వస్తువుల కొనుగోలుకు, వ్యక్తిగత అవసరాలకు 23, ద్విచక్ర వాహనాల కొనుగోలుకు 20 ఉండేవి. అదే మరుసటి ఏడాది కరోనా కాలంలో 46 ఇంటి నిర్వహణకు, 27 వాయిదాల చెల్లింపు, ఉపాధి లేదా వ్యాపార నష్టాలు తీర్చేందుకు 14 వున్నట్లు తేలింది. అంటే ఏడాది కాలంలో జీవన విధానంలో ఎంత తేడా వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. బ్యాంకులు పది శాతం రుణాలను బలహీన వర్గాలకు ఇవ్వాలన్నది విధానపరమైన నిర్ణయం. అయితే ప్రయివేటు బ్యాంకుల్లో 52.4 శాతం బ్యాంకులు అంతమేరకు ఇవ్వలేదని ఒక సర్వేలో వెల్లడైంది. అంటే ఆ మేరకు అధిక వడ్డీలకు వారు ప్రయివేటు రుణాలను తీసుకోవాల్సి వచ్చినట్లే.

గత నాలుగు సంవత్సరాల్లో గృహ రుణాలు ఎందుకు పెరిగాయి? ఇటీవలి కాలంలో ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు దిగజారి జనాలు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి రావటం రుణ భార కారణాల్లో ఒక ప్రధానమైనదిగా మారింది. అదే విధంగా విద్యారంగం కూడా తయారైంది. పెద్ద నోట్ల రద్దు, తగినంత కసరత్తు చేయకుండా అమల్లోకి తెచ్చిన జిఎస్‌టి పర్యవసానాలు కూడా రుణభారాన్ని పెంచిన అంశాల్లో చేరాయి. 2017లో నిరుద్యోగుల శాతం 3.4, అది 2020 మార్చి నాటికి 8.8, 2021 జూన్‌కు 9.17 శాతానికి చేరింది. ఇదే విధంగా ద్రవ్యోల్బణం రేటు 2.41 నుంచి 2021 జూన్ నాటికి 7.39 శాతానికి చేరింది. అంటే నిరుద్యోగం వలన ఆదాయం తగ్గటం, ఖర్చులు పెరగటం, ద్రవ్యోల్బణం వలన ధరల పెరుగుదల కుటుంబాలను అప్పుల పాలు చేస్తున్న కారణాలలో చేరాయి. సమీప భవిష్యత్‌లో మన కుటుంబాలు తీవ్ర పరిస్థితిని ఎదుర్కోనున్నాయని ఆర్థిక రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రపంచ రేటింగ్ సంస్థ ఎస్ అండ్ పి మన దేశాన్ని కనిష్ట పెట్టుబడి బిబిబి మైనస్ గ్రేడ్‌లో పెట్టింది. వృద్ధి రేటు అంచనాలను అందుకోలేకపోయినా, ద్రవ్యలోటు మరియు రుణ భారం జోశ్యాలకు మించి పెరిగినా భారత రేటింగ్స్‌ను తగ్గించాల్సి ఉంటుందని హెచ్చరించింది. దెబ్బతిన్న భారత ఆర్థిక వ్యవస్థ స్వస్థత అసంపూర్తిగా ఉందని ఇక్రా రేటింగ్ సంస్థ పేర్కొన్నది. వర్తమాన ఆర్థిక సంవత్సరం తొలి మూడు మాసాల్లో రెండంకెల వృద్ధి నమోదైనా అది 2019 తొలి త్రైమాసికంతో పోలిస్తే తక్కువే అని చెప్పింది. కరోనాకు ముందే కుదేలైన ఆర్థిక వ్యవస్థ తరువాత మరింత దిగజారింది. ఇది తిరిగి పూర్వపు స్థాయికి అయినా ఎప్పుడు చేరుతుందో తెలియని అయోమయంలో ఉన్నాం. కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా యువత ఉపాధి గురించి కనుచూపు మేరలో దారి కనిపించటం లేదు. ఇరవై-ఇరవై నాలుగు సంవత్సరాల మధ్య వయస్కులలో 37.9 శాతం మంది పని లేకుండా ఉన్నారని సి.ఎం.ఐ.ఇ తాజా విశ్లేషణ వెల్లడించింది. ఏ సర్వే వివరాలు చూసినా ఆర్థిక వ్యవస్థ తిరిగి కోలుకోవటం కష్టం, దీర్ఘకాలం పడుతుందనే చెబుతున్నాయి. ఉద్యోగ మార్కెట్లో ఏటా చేరుతున్న కోటి మంది ఉద్యోగాల కోసం చూస్తుంటారు. నైపుణ్యం లేని వారి పరిస్థితి చెప్పనలవి కాదు.

ప్రధానిగా తొలి ప్రసంగంలోనే "ప్రపంచ వ్యాపితంగా ఉన్న వారికి నేనొక విజ్ఞప్తి చేయదలచాను. మీరు రండి భారత్‌లో తయారు చేయండి, ప్రపంచంలో వాటిని ఎక్కడైనా అమ్ముకోండి కానీ తయారీ ఇక్కడ మాత్రం చేయండి" అన్నారు మోడీ. సులభతర వాణిజ్య వాతావరణం సృష్టించాలన్నారు. విదేశీ పెట్టుబడుల వరద పారనుంది గేట్లు ఎత్తివేయాలన్నారు. ఇంకా ఎన్నో ఊసులు చెప్పారు. ఐదు సంవత్సరాల తరువాత చూస్తే పరిస్థితి ఏమిటి? ప్రపంచ జిడిపి లో మన దేశ తయారీ రంగం వాటా 2019లో ఇరవై ఏళ్ల కనిష్టానికి పడిపోయింది. వచ్చిన విదేశీ పెట్టుబడులు స్టాక్‌మార్కెట్లో వాటాలు కొనుగోలు చేయటానికి, టెలికాం, చిల్లర వాణిజ్యం వంటి సేవా రంగంలోకి వెళ్లాయి. ఇంతవరకు ఎప్పుడైనా మేక్ ఇండియా లేదా మేకిన్ ఇండియా పిలుపులు విఫలమైనట్లు అంగీకరించారా? దాని బదులు స్థానిక వస్తువులను కొనండి వంటి కొత్త నినాదాలు ఇచ్చారు.

కరోనా వచ్చి జనం నానా యాతనలు పడుతున్నా అరకొర సాయం తప్ప ఆదుకున్నదే లేదు. అయితే పరిశ్రమలకు రూ. 2 లక్షల కోట్ల మేరకు సబ్సిడీలు ఇచ్చినట్లు కొందరి అంచనా. అందుకే ఆర్థిక




వ్యవస్థ దిగజారినా కంపెనీల వాటాలను కొనుగోలు చేసి డివిడెండ్లు, ఇతరంగా లాభాలను తరలించుకుపోయేందుకు విదేశీ సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ సబ్సిడీలు, ఉత్పాదకత, ఎగుమతులతో ముడిపడిన ప్రోత్సాహక రాయితీలు ఎక్కువ భాగం ఉపాధి కల్పించే రంగాలు, పరిశ్రమలకు ఇవ్వలేదు. ఉపాధి పడిపోవటానికి ఇదొక కారణం. చైనాకు పోటీగా మన దేశాన్ని తయారు చేయాలనటంలో తప్పు లేదు. దాని అర్థం జనానికి ఉపాధి కల్పించటం. మన విధానాలు ఆ దిశలో లేవు. నీకిది నాకది అన్నట్లుగా కొన్ని రంగాలు, కొన్ని గ్రూపుల కార్పొరేట్ సంస్థల మీదనే మన పాలకులు, యంత్రాంగ దృష్టి ఉందనే విమర్శ ఉంది. ఉత్పత్తి, ఎగుమతి ఆధారిత ప్రోత్సాహకాలకు విధించిన నిబంధనలను సడలించి గడువు పొడిగించటం దానిలో భాగమే. చైనాలో స్థానిక పరిశ్రమలకు సబ్సిడీలు ఇచ్చారు. మనం కూడా సబ్సిడీలు ఇవ్వకుండా ఎలా అనేవారు కొందరు. చైనా సబ్సిడీలు ఇచ్చింది-ప్రపంచానికి ఎగుమతులు చేస్తోంది, తన జనానికి ఉపాధి కల్పిస్తోంది, ఆదాయాలు, జీవన ప్రమాణాలను పెంచుతోంది. మన దేశంలో సబ్సిడీలు ఇస్తున్నా మిగతావి ఎందుకు జరగటం లేదు? పన్ను చెల్లించే జనానికి చమురు వదలటం తప్ప మేకిన్ ఇండియా ఎందుకు విఫలమైంది? ఏడేళ్లలో జనానికి మిగిలింది ఏమిటి? తిప్పలు-అప్పులు, కాదంటారా?

# ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు

## ఏకలవ్యుడు ఏకసంతాగ్రహి: మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: అణగారిన వర్గాలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంలో జీవనశైలిని మార్చేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. పాయకాపురంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం (ఏపీఈఎస్ఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకలవ్యుని జయంతి వేడుకల్లో గౌరవ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకలవ్యుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న పాత్ర ఏకలవ్యుడని చెప్పుకొచ్చారు. ఏదైనా నేర్చుకోవాలనే బలమైన కాంక్ష ఉంటే మనస్సే గురువై అన్నీ నేర్పిస్తుందనడానికి ఏకలవ్యుని జీవిత చరిత్రే నిదర్శనమన్నారు. అర్జునుడికి ధీటుగా ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించి తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడన్నారు. గురుదక్షిణగా బొటనవేలునే ఇచ్చి తన గొప్పతనాన్ని చాటుకున్నాడని పేర్కొన్నారు. ఏకలవ్యుని స్ఫూర్తితో గిరిజనులు అభివృద్ధిని సాధించాలని కాంక్షించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాటుబడుతున్నారని ఈ సందర్భంగా మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం తీసుకోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.

**చేపల మార్కెట్ సందర్శన**

అనంతరం స్థానిక చేపల మార్కెట్ ను గౌరవ శాసనసభ్యులు పరిశీలించారు. దుకాణదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని వీఎంసీ తరపున పూర్తి సహాయసహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ, స్థానిక నాయకులు యర్రగొర్ల శ్రీరాములు, అలంపూర్ విజయ్ కుమార్, బోరా బుజ్జి, మేడా రమేష్, దాసు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం ఏకలవ్యుడు

తాడేపల్లి,ప్రజాపాలన ప్రతినిధి : గుంటూరు జిల్లా గ్రేటర్ తాడేపల్లి మునిసిపల్ ఆఫీస్ కార్యాలయం వద్ద గల డా.బి.ఆర్.అంబెడ్కర్ మరియు ఏకలవ్యుని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.గిరిజనుల ఆరాధ్యదైవం ఏకలవ్యుడు శబ్ధ భేరితో లక్ష్యం సాధించగలిగే గొప్ప విల్లుకారుడని ఏకలవ్య ఏరుకుల యువజన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుత్తి అశోక్ తెలిపారు.ఏకలవ్యుని జయంతిని పురస్కరించుకొని ఏకలవ్య ఏరుకుల యువజన సేవ సంగం రాష్ట్ర అధ్యక్షులు గుత్తి అశోక్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కే కిరణ్ నేతృత్వంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీ ఐఖ్య వేదిక రాష్ట్ర చైర్మన్ తిమ్మసర్తి నాగేశ్వరరావు, బి.జే.పి. గిరిజన మోర్చా రాష్ట్ర కార్యాదర్శి అనుమోలు వంశీ పాల్గొన్నారు....

# జగనన్న పచ్చతోరణంపై తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

- వర్క్‌షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- వర్క్‌షాప్‌నకు హాజరైన 13 జిల్లాల డ్వామా పిడి, అసిస్టెంట్ పిడి, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రంను ఆకుపచ్చని ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ సంకల్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భగనులు, గ్రామ సచివాలయాల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం 'జగనన్న పచ్చతోరణం' పై ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....

మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 17వేల కిలోమీటర్ల పొడవునా 68 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అయితే దీనిని కోటి మొక్కల వరకు తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పనుల్లో జూన్ నెలాఖరు వరకు పదహారు కోట్ల పనిదినాలను కల్పించడం ద్వారా జాతీయ స్థాయిలో మన రాష్ట్రంను మొదటిస్థానంలో నిలబెట్టారని అన్నారు. అదే ఉత్సాహంతో మొక్కల పెంపకంలోనూ, వాటిని సంరక్షించడంలోనూ ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ప్రతి వర్షాకాలం సీజన్‌లో పెద్ద ఎత్తున మొక్కలను పెంచడం, ఆ తరువాత వాటి సంరక్షణను పట్టించుకోకపోవడం వల్ల సరైన ఫలితాలు రావడం లేదని అన్నారు. దానికి భిన్నంగా నాటిన ప్రతి మొక్కను బతికించే బాధ్యతను క్షేత్రస్థాయి నుంచి తీసుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ చట్టంలో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల్లో పంచాయతీల పరిధిలో నాటిన మొక్కల్లో కనీసం 83 శాతం మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను గ్రామ సర్పంచ్‌లపైన పెట్టడం జరిగిందని అన్నారు. అంటే పర్యావరణానికి, గ్రామాల్లో పచ్చదనానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అధికారులు అర్థం చేసుకోవాలని అన్నారు. గతంలో మాదిరిగా మొక్క నాటడంతోనే సరిపెట్టడం లేదని, దానికి అవసరమైన ట్రీగార్డ్ ను కూడా అందిస్తున్నామని తెలిపారు.

**మొక్కల సంరక్షణలో ఉత్తమ ఫలితాలు సాధిస్తే సన్మానం**

ఈ ఏడాది మొక్కల పెంపకంలో ఉత్తమ ఫలితాలు సాధించిన తొలి మూడు జిల్లాల అధికారులకు ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ గారి సమక్షంలో సన్మానం చేస్తామని మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసి జగనన్న పచ్చతోరణంలో చేపట్టిన మొక్కల పెంపకాన్ని స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఎక్కడైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని అన్నారు. ప్రతిజిల్లాలోనూ ఎపిడి స్థాయి అధికారి ప్రత్యేకంగా నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని సూచించారు. నిరుద్యోగులైన వారికి మొక్కల సంరక్షణ బాధ్యతలను అప్పగించాలని కోరారు. కనీసం పదికిలోమీటర్ల మేర మొక్కల సంరక్షణ బాధ్యతను చూడటం, ట్రాక్టర్ ద్వారా నీటిని అందించడం వంటి పనులు అప్పగించాలని, దానివల్ల వారికి ఉపాధి లభించడంతో పాటు మొక్కలు కూడా తరువాత వృక్షాలుగా ఎదుగేందుకు దోహదం చేస్తుందని అన్నారు. మొక్కకు రూ.5 చొప్పున కనీసం 400 మొక్కలను సంరక్షిస్తే వారికి నెలకు 2వేల రూపాయలు లభిస్తాయని, దీనిని పెద్ద ఎత్తున ప్రచారం చేసి, మొక్కల సంరక్షణకు యువతను సిద్దం చేయాలని సూచించారు.

**44వేల రైతులకు చెందిన 70 వేల ఎకరాల్లో పండ్లతోటల అభివృద్ధి**

మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 44 వేల మంది రైతులకు చెందిన 70వేల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వెయ్యి ఎకరాల్లో బండ్ ప్లాంటేషన్, 50 రైల్వే స్థలాల్లో ప్లాంటేషన్, వెయ్యి ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల పరిధిలో మొక్కల పెంపకంను చేపడుతున్నామని అన్నారు. కొండప్రాంతాల్లో మొక్కల పెంపకం కోసం కోటి సీడ్ బాల్స్‌ను కూడా వినియోగిస్తున్నామని తెలిపారు. అలాగే అగ్రీ న్యూట్రీ గార్డెన్స్ కింద వంద ఎకరాల్లో మల్టీ క్రాపింగ్, 500 ఎకరాల్లో పూలతోటల పెంపకం చేపడుతున్నామని అన్నారు.

**ప్రతి గ్రామంలోనూ ఒక నర్సరీ ఏర్పాటు**

ప్రతి గ్రామంలోనూ ఒక నర్సరీని ఏర్పాటు చేసుకోవాలని మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం గ్రామ సచివాలయాల పరిధిలో అగ్రికల్చర్, హార్టీకల్చర్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. మన ప్రాంతంలో నాటుకునే మొక్కలను ఎక్కడి నుంచో తెచ్చుకోకుండా, మన గ్రామ పరిధిలోనే పెంచుకుని, వాటిని అందించే స్థాయికి రావాలని కోరారు. దీనివల్ల గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ హెడ్, పిసిసిఎఫ్ చిరంజీవి చౌదరి, పిఆర్ కమిషనర్ గిరిజా శంకర్, ఇఎఫ్ఎస్టి చలపతి, హార్టీకల్చర్ కమిషనర్ శ్రీధర్, రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ కమిషనర్ నవీన్, సెర్ప్ సిఇఓ, రాజాబాబు, నరేగా డైరెక్టర్ చిన్నతాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట బాబుకి శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి



ఏలూరు, ప్రజా పాలన ప్రతినిధి : పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధిగా నియమితులైన శ్రీ జానంపేట బాబు (మొక్కరాల వెంకట సత్య వరప్రసాద్) గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే శ్రీ అబ్బయ్య చౌదరి గారు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల శ్రేణులులి లిఏలూరు క్యాంప్ ఆఫీస్ వద్ద శ్రీ జానంపేట బాబు గారికి ఘన సన్మానం.లి లిఇంత బాధ్యత గల అవకాశం ఇచ్చినందుకు ముఖ్

## ముస్లిం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు:-ఎమ్మెల్యే చెన్నకేషవరెడ్డి




ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్ :- ఎమ్మిగనూరు గ్రామీణ మరియు పట్టణ ముస్లిం, మైనార్టీ సోదరులకు, సోదరీమణులకు, నాయకులకు, కార్యకర్తలకు "బక్రీద్ పండుగ శుభాకాంక్షలు" తెలియజేస్తున్న మన ప్రియతమ నాయకులు, రైతు బాంధవుడు, శాసన సభ్యులు "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారు మరియు పేదల పెన్నిధి, మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు, ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ ఉన్న తరుణంలో ఈద్గా, బహిరంగ ప్రదేశాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించకుండా సహకరించాలి. మసీదులో 50 శాతం కెపాసిటీని మించకుండా నమాజ్ ఆచరిద్దాం. కోవిడ్ నేపథ్యంలో పరస్పర ఆలింగనం, చేతులు కలపడం చేయవద్దు. చిన్న పిల్లలు, వృద్ధులు మసీదులకు రాకుండా ఇంటిలోనే ప్రార్థనలు చేసుకోవాలి అని, శాంతియుతంగా జరుపుకోవాలని కుటుంబ సభ్యులంతా సంతోషంగా ఉండాలని మన నియోజకవర్గంలోని మైనార్టీల అభివృద్ధి కోసం కృషిచేస్తానని అన్నారు

# రోడ్లు, రవాణా, రహదారి భద్రతకు ప్రాధాన్యం

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, జూలై 20: రూ. 29.68 కోట్ల నిధులతో నూజివీడు - గన్నవరం రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను చేపడుతున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం బాహుబాలేంద్రగూడెం వద్ద నూజివీడు - గన్నవరం రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ తో కలిసి మంత్రి కొడాలి నాని భూమిపూజ, శంఖుస్థాపన, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్లకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పెద్దఎత్తున ప్రజలు పుష్పగుచ్ఛాలు అందించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ నేషనల్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో గన్నవరం నుండి సుమారు 9.4 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో రోడ్లు , రవాణా రంగం అభివృద్ధి, రహదారి భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2021-22 వార్షిక బడ్జెట్లో రోడ్లు, భవనాలు, రవాణా శాఖకు రూ.7,594.06 కోట్ల కేటాయింపులు జరిగాయన్నారు. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఈ కేటాయింపులు రూ. 1,005.48 కోట్లు అధికంగా జరిగాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను పటిష్టం చేస్తున్నామన్నారు. కచ్చా రోడ్లను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. మండల కేంద్రాలను అనుసంధానించే రోడ్లను రెండు లైన్లుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా ఉందన్నారు. నాబార్డ్, ఆర్ఆర్ ప్లాంట్, ఆర్సీపీఎల్డబ్ల్యూఈ, ఈఏపీ పథకాల కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపడతామన్నారు. కోర్ నెట్ వర్క్ రోడ్లు, రాష్ట్ర ప్రధాన రోడ్లు, జిల్లా ప్రధాన రోడ్ల విస్తరణకు అధిక నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఐఆర్సీ ప్రమాణాల మేరకు రోడ్లను నాణ్యతగా నిర్మించడం జరుగుతుందన్నారు . రోడ్డు ప్రమాదాలు, మృతుల సంఖ్యను ఐదు శాతం కన్నా తగ్గించేందుకు రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. వాహనాల రద్దీని బట్టి రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వంతెనలు, అప్రోచ్ రోడ్లు, ఆర్‌వోబీలను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీల్లో కూడా రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. నూజివీడు - గన్నవరం రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు పూర్తయితే రెండు ప్రాంతాల మధ్య రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీబీ గూడెం సర్పంచ్ డొప్పలపూడి జయలక్ష్మి, రహదారులు, భవనాల శాఖ విజయవాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ కృష్ణ నాయక్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

## అల్లా పట్ల భక్తి, విధేయతలు కొనసాగాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, జూలై 20: తెలుగు రాష్ట్రాల్లోని ముస్లిం సోదరులకు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు (నాని) బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా అభివర్ణించారు. హజ్ యాత్ర చివర్లో ఈ బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. అల్లా ఆదేశంతో ఇబ్రహీం అనే ప్రవక్త తన ఏకైక కుమారుడిని సైతం బలి ఇవ్వడానికి సిద్ధపడగా, ప్రవక్త త్యాగానికి సంతోషించిన అల్లా అతడి కుమారుడి బదులు గొర్రెను ఉంచుతాడన్నారు. నాటి నుండి బక్రీద్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు గొర్రెను బలి ఇచ్చి దాని మాంసాన్ని బంధువులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారు, పేదలకు పంచి మూడవ భాగాన్ని కుటుంబం కోసం కేటాయిస్తారన్నారు. ఈ బక్రీద్ పండుగ ముస్లిం సోదరులకు ఎంతో ఆనందాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అల్లా దగ్గర స్నేహితుల గురించి ప్రార్థించడానికి, వారి ప్రేమను, చిరునవ్వును పంచుకోవడానికి, అందరితో ఆనందంగా గడపడానికి ఉద్దేశించిన బక్రీద్ పండుగ రోజు నుండి అల్లా ఆశీస్సులతో ఆటంకాలన్నీ తొలగిపోవాలని ఆశించారు. అల్లా పట్ల భక్తి, విధేయతలు కొనసాగాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డికి అవసరమైన శక్తియుక్తులను అల్లా ప్రసాదించాలని మంత్రి కొడాలి నాని వేడుకున్నారు.

# కష్టపడే మనస్తత్వం.. మాట తప్పరు... మడమ తిప్పరు.... ఆ ఇద్దరు.....!

రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్ ఎలానో, చీరాలలో ఆమంచి అలా..!
మాస్‌ఫాలోయింగ్ ఉన్న నాయకులు రాష్ట్రంలోజగన్, చీరాలలో ఆమంచి
కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రజలకు అండగా నిలబడే వారే నిజమైన నాయకులు
తాను ఓడి పార్టీని గెలిపించిన ఆమంచి, ఆమంచికి ఎం.ఎల్.సీ. అందేనా..
ఎం.ఎల్.సీ. పదవి అయిన ఇస్తారని అభిమానుల ఆశ
టీడీపీ అధినేతపై విమర్శల వర్షం కురిపించిన ఆమంచి
వైసీపీ లో పలువురు నేతలను చేర్చిన ఆమంచి





ఒంగోలు : వైసీపీ అత్యధిక మేజారిటీ స్థానాలతో అధికారంలోకి రావటానికి పలు అంశాలు దోహదపడ్డాయి. వీటిలో చీరాల మాజీ ఎం.ఎల్.ఏ. ఆమంచి కృష్ణ మోహన్ పాత్ర ప్రత్యక్ష్యంగానో పరోక్షంగానో కీలకమే. గతంలో ఏ ఎన్నికల్లో పోటీ చేసినా అపజయం పొందిన దాఖలాలు లేవు. వ్యక్తిగతంగా తమ తమ నియోజక వర్గాల్లో మంచి పట్టు వుండి వైకాపాలో చేరిన అనంతరం ఆ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి వచ్చే దిశగా కృషి చేశారు. రాష్ట్రంలో గెలిచిన ఏకైక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించిన ఆమంచి కృష్ణమోహన్ ఓడిపోతాడని ఎవరూ ఊహించలేదు.

– వైకాపాలో చేరిక.

వైకాపాను బలోపేతం చేసే పార్టీ అధికారం చేజిక్కించుకొనే దిశగా ఆమంచి పలువురిని వైకాపాలో జగన్ సమక్షంలోనే చేర్చారు. దీంతో వైకాపా బలం పుంజుకోవడం ఆరంబించింది. ఆమంచి చేరిక అనంతరమే పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో ఆపార్టీలో చేరడం గమనార్హం.

– తెదేపా అధినేత పై విమర్శల వర్షం కురిపించిన ఆమంచి.

డ్వాక్రా రుణాలు ఇతర పలు సంక్షేమ పదకాలకు సంబందించి ఆమంచి కృష్ణమోహన్ ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్దాయిలో ఉన్న తెదేపా అధినేత చంద్రబాబు పై కురిపించిన విమర్శన అస్త్రాలు, రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశాలు అయ్యాయి. ఎన్నికల ముందు వరకు తెదేపాలో ఉండి చంద్రబాబు ప్రశంశలు పొందిన ఆమంచి వైకాపాలో చేరి చంద్రబాబునే టార్గెట్‌గా మాట్లాడిన మాటలు వైకాపా గెలుపుకు పరోక్షంగా కీలకంగా మారాయి.

– ఓడి పార్టీని గెలిపించిన ఎమ్మెల్యే.

ఎన్నికలలో విజయం సాదించేందుకు, రాష్ట్రంలోని అన్నినియోజక వర్గాలపై సర్వసాదారణంగా పార్టీఅధినేత దృష్టిసారించడం జరుగుతుంది. అటువంటి సమయంలో సైతం తెదేపా అధినేత దృష్టి ప్రత్యేకించి చీరాల నియోజక వర్గాలపై ఉండేలా చేయగలిగిన సత్తా ఆమంచి దే. తెదేపా కచ్చితంగాగెలుస్తుంది. అధికారం లోకివస్తుందన్న మితిమీరిన ఆత్మ విశ్వాసంతోఉన్న,ఆ పార్టీ అధినేత విశ్వాసాన్ని దెబ్బతీయగలిగారు.

– తెదేపా దృష్టి ప్రధానంగా చీరాలపైనే..

అప్పటి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ విమర్శల వర్షాన్ని కురిపించడంతో చీరాల నియోజక వర్గంలో గెలవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెదేపా అధినేత చంద్రబాబు చీరాల పైనే ప్రత్యేక దృష్టి సారించారు. ఆయనతో పాటు పార్టీలోని కీలక నేతలు సైతం ఆమంచిని ఓడించడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్నారు. ఈ క్రమంలో ఉన్న తక్కువ సమయంలో చీరాలలోనైతే గెలవగలిగారేగాని అత్యదిక స్దానాలను పలు చోట్ల కోల్పోయారు.

– ఆమంచికి ఎమ్మెల్సీ దక్కేనా..

ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రినే విమర్శించి వైకాపా అధినేత జగన్‌కు చేరువైన ఆమంచికి ఎమ్మెల్సీ దక్కుతుందన్న ప్రచారం ప్రస్తుతం చీరాలలో ఆమంచి అభిమానులు చేస్తున్నారు. ఒక వేళ ఎమ్మెల్సీ దక్కక పోయినా నామినేటెడ్ హోదానైనా తమ నాయకునికి ఇచ్చి జగన్ గౌరవిస్దారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

– రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్ ఎలానో, చీరాలలో ఆమంచి అలా..

కష్టంవిలువ తెలిసిననాయకులు, ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని,వారిని ప్రజల నుండి దూరం చేయటం, ఎవరి తరం కాదని స్పష్టం చేశారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వెనుకా,ముందూ ఆలోచించకుండా, అండగా ప్రజలకు అండగా నిలబడేవాడే, నిజమైన నాయకుడని, అటువంటి నాయకుడు,రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్ ఎలానో, చీరాలలో ఆమంచి కృష్ణమోహన్ అటువంటినాయకుడని వారు అన్నారు.జగన్ అన్న, కృష్ణమోహన్ అన్న నమ్ముకున్నవారి కోసం,ఎంత కష్టమైన భరిస్తారు,ఎంత దూరమైనా వెళ్తారు,దూకుడు వాళ్ళ నైజం మాస్‌ఫాలోయింగ్ ఉన్న నాయకులు, కష్టపడే మనస్తత్వం,మాట తప్పరు మడమ తిప్పరు ఆ.ఇద్దరు..

– పార్టీఅధిష్టానం,కష్టపడే నాయకులను గుర్తిస్తుందనేనమ్మకం

జగన్ కాంగ్రెస్ నుంచి బయటకు రాగానే, కేసులు బనాయించారు. అలాగే ఆమంచి టిడిపి నుండి బయటకు రాగానే,ఆమంచి కుటుంబసభ్యులపై కేసులు బనాయించి,కనీసం ఇంట్లో కూడా లేకుండా చేశారు.జగన్ అనుచరులపై అనేక కేసులు,అదేవిధంగా ఆమంచి అనుచరులు నాలుగువేల మందిపై కేసులుబనాయించారు. అనుచరులను కాపాడేందుకు, ఎంతోఓర్పుగా జగనన్నలా ఆమంచి ఎదుర్కొన్నాడు.మాకు జగనన్న, కృష్ణమోహన్‌అన్న ఇద్దరుదైవసమానులు, పార్టీకోసం,ఆమంచి హైకోర్టు నుండి నోటీసులు తీసుకుంటే,తమను కాపాడుకునేందుకు కొందరు పార్టీలో చేరుతున్నారు.పార్టీ బలోపేతానికి వారు అంకితభావంతో కృషిచేసిన దాఖలాలు లేవు.అధికారం కోసం,జంప్ జిలానీలా వ్యవహరించే కొందరినాయకుల వలన పార్టీనే నమ్ముకుని,నిజాయితీగా కృషి చేసే నాయకులు,కార్యకర్తలు ప్రస్తుతం అంతర్మథనం చెందుతున్నారు. చీరాలలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయఅనిశ్చితివరిస్థితి నేపథ్యంలో, పార్టీఅధిష్టానం నిజాయితీగా పనిచేసే,కష్టపడేనాయకులను గుర్తిస్తుందని,ఆమంచికృష్ణమోహన్ గౌరవ,మర్యాదలకు లోటు లేకుండా,పార్టీలో సముచితస్థానాన్ని కల్పిస్తుందనేనమ్మకం,పార్టీ అధినేత జగన్ సరిఅయిన నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసాన్ని, నాయకులు కార్యకర్తలు వెలిబుచ్చుతున్నారు.



# ఏటా 35 వేల కోట్ల అప్పులా..?

విజయవాడ, జూలై 20, :ఏపీలోని జగన్ సర్కారుకు తీవ్రమైన ఎదురు దెబ్బతగిలింది. రాష్ట్రంపై బహిరంగ మార్కెట్లో నమ్మకం సన్నగిల్లింది. ఇచ్చిన అప్పు సులభంగా చెల్లించగలదన్న భరోసా లేకుండా పోయింది. మధ్యవర్తిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నప్పటికీ ఏపీకి చెందిన సెక్యూరిటీ బాండ్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపించలేదు. చివరికి? దేశంలో ఏ రాష్ట్రమూ చెల్లించనంత అధిక వడ్డీ 'ఆఫర్' చేసి, సెక్యూరిటీలు వేలం వేసి రూ. 2,000 కోట్ల అప్పు తెచ్చుకోవాల్సి వచ్చింది. ఇందులో రూ. 1000 కోట్లు 7.15 శాతానికి, మరో రూ. 1000 కోట్లు 7.19 శాతం వడ్డీకి తెచ్చారు.నిజానికి వేలంలో పాల్గొన్న ఈశాన్య రాష్ట్రాలకు కూడా ఏపీకంటే తక్కువ వడ్డీరేటుకే అప్పు పుట్టింది. బిహార్, మిజోరం, అసోం లాంటి రాష్ట్రాలకు కూడా ఏపీ కంటే తక్కువ వడ్డీరేటుకే అప్పు దొరికింది. అసోం 6.33 శాతం, బిహార్‌కి 6.75 శాతం, మిజోరం 7.12 శాతం వడ్డీ ఆఫర్ చేసి అప్పు తెచ్చుకోగలిగాయి. ఏపీ రూ. 2,000 కోట్లు అప్పు తెచ్చుకోగా? ఇందులో వెయ్యి కోట్ల రుణం చెల్లింపు కాలపరిమితి 17 ఏళ్లు. మరో రూ. 1000 కోట్ల రుణం కాలపరిమితి 16 ఏళ్లుగా ఒప్పందం చేసుకున్నారు.వేలంలో పాల్గొన్న ఇతర రాష్ట్రాలేవీ ఇంత భారీ స్థాయి కాల పరిమితి పెట్టుకోలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభమై 13 వారాలు పూర్తయింది. ఈ 13 వారాల్లో రాష్ట్రం చేసిన అప్పు రూ. 18,100కోట్లు. అంటే? సగటున వారానికి రూ. 1392కోట్లు, నెలకు రూ. 5,570 కోట్లు అప్పు చేశారు. ఆర్థిక శాఖ చేస్తున్న అప్పులు, ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్‌కు కలిపి సగటున నెలకు రూ. 2916 కోట్లు అసలు, వడ్డీ రూపంలో తిరిగి చెల్లిస్తున్నారు. అంటే? సంవత్సరానికి రూ. 35,000 కోట్లు!వచ్చే రెండేళ్లలో ఈ మొత్తం రూ. 54 వేల కోట్లకు చేరుతుందని ఆర్థికశాఖ గతంలో అంచనా వేసింది. ఇలాంటి పరిస్థితుల్లో అప్పుల చెల్లింపు కాలాన్ని కూడా పెంచుకోవాల్సి వస్తోంది. వ్యవధి పెరిగే కొద్దీ వడ్డీ రేటు కూడా పెరుగుతుంది. అప్పుల భారం ఎక్కువగా ఉండడంతో ఏపీ సెక్యూరిటీలు కొనుగోలు చేయడానికి ఇన్వెస్టర్లు పెద్దగా ముందుకు రావడం లేదు. దీంతో వడ్డీరేటు ఎక్కువ ఆఫర్ చేయక తప్పడంలేదు.మరోవైపు, విశాఖలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 213 ఎకరాలు రాష్ట్రాభివృద్ధి కార్పొరేషన్‌కు బదలాయించి? అక్కడ నుంచి వాటిని బ్యాంకులకు తాకట్టు పెట్టి జూన్‌లో రూ. 3,000కోట్లు అప్పు తెచ్చారు. అలాగే, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని రోడ్లు భవనాల శాఖ ఆస్తులు బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ. 1100కోట్లు అప్పు తీసుకొచ్చారు. మొత్తం రూ. 4100కోట్లను జూన్‌లో 'జగనన్న చేయూత' పథకం కోసం వాడారు. దీంతో ప్రభుత్వోద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసం డబ్బులు లేకుండా పోయాయి

# ఆధునిక జీవనంలో చెట్టు లేనిదే మనిషి మనుగడ లేదు - సినీ ఫైట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్

**– చీరాలలో మొక్కలు నాటిన సినీ ఫైట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్**

**– రాష్ట్ర వ్యాప్తంగా మొక్కల పెంపకంపై, ప్రచార కార్యక్రమం చేపడతాం**



చీరాల(ఒంగోలు) : ఆధునిక జీవనంలో చెట్టు లేనిదే మనిషి మనుగడ లేదని, గాలి ద్వారా కూడా కరోనా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో స్వచ్ఛమైన గాలి ప్రతి ఒక్కరికీ అవసరమని, స్వచ్ఛమైన గాలి కావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని, ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్ లు అన్నారు. ప్రకృతి ధర్మం అనే కార్యక్రమంలో భాగంగా, చీరాల మున్సిపల్ బాయ్స్ హైస్కూల్లో మంగళవారం సినీ ఫైట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధునిక జీవనంలో చెట్టు లేనిదే, మనిషి మనుగడ లేదని పేర్కొన్నారు. గాలి ద్వారా కూడా కరోనా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో, స్వచ్ఛమైన గాలి ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. స్వచ్ఛమైన గాలి కావాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఫైట్ మాస్టర్లు హితవు పలికారు. మనుష్యులకు తప్ప, పశుపక్ష్యాదులకు కరోనా రాకపోవడాన్ని, వారు గుర్తుచేస్తూ మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా తాము మొక్కల పెంపకంపై, ప్రచార కార్యక్రమం చేపడతామని, రామ్ లక్ష్మణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీకాంత్, కమిషనర్ మల్లేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ జె. శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, పలువురు కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికి సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే బలరాం కృషి స్ఫూర్తిదాయకం


**– రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణా రెడ్డి**

**– రైతుల సంక్షేమం, వారి అభ్యున్నతియే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం**



చీరాల(ఒంగోలు) : అర్హులైన రైతులందరికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, ఎమ్మెల్యే బలరాం, ఆయన తనయులు వైసిపి యువనేత కరణం వెంకటేష్ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని, రైతుల సంక్షేమం, వారి అభ్యున్నతియే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్ రైతన్నల సంక్షేమం కోరి పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, చీరాల రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండలంలోని, దేవాంగపురి పంచాయతీలో రైతు భరోసా చైతన్య యాత్ర జరిగింది. ఈ సందర్భంగా, కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, నూతన వరి వంగడాలను సాగు చేయాలని, పశువులకు తప్పనిసరిగా భీమా చేయించాలని, అలాగే వాటికి టీకాలు వేయించాలని, పశువులు చనిపోయిన యెడల భీమా సంస్థల నుండి, రైతులకు కొంత ఆర్థికసహాయం లభిస్తుందని, కూరగాయల సాగు ద్వారా,ఉద్యాన వన శాఖ వారు కొంత ఆర్థికసహాయం చేస్తున్నారని, వీటిని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు.పశువులకు దాణా, పశుగ్రాసం కొరకు జొన్న విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ సుమతి, మండల ఉద్యానవనశాఖ అధికారులు,పశువైద్యులు,గ్రామరైతులుపాల్గొన్నారు. రైతులు వ్యక్తపరిచిన అనేక సమస్యలను,శాసనసభ్యులు బలరామకృష్ణ మూర్తికి , వైఎస్ఆర్ సిపి యువనేత కరణంవెంకటేష్ బాబు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని, కావూరి రమణారెడ్డి రైతులకు తెలియజేశారు.

# ముస్లిం సోదరులకు చంద్రబాబు బక్రీద్ శుభాకాంక్షలు



అమరావతి: ముస్లిం సోదర సోదరీమణులకు టీడీపీ అధినేత చంద్రబాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, శాంతిజీవనం, ప్రేమ, పరమత సహనానికి ప్రతీక బక్రీద్ అని కొనియాడారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. "కరోనా నుంచి మానవాళిని రక్షించాలని అల్లాను ప్రార్థిద్దాం. అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మీరంతా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రస్తుతం కరోనా నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కరోనా నిభందనలు పాటిస్తూ పండుగను భక్తి, శ్రద్దలతో ఆనందంగా జరుపుకోవాలి" అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవం



చీరాల(ఒంగోలు) : చీరాల అమరావారి వీధిలో శ్రీలక్ష్మి భవనసమాజ కమిటీ ఆధ్వర్యంలో,శ్రీ పాండురంగ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.కమిటీ వారిచే హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రీలక్ష్మి భవన సమాజ కమిటీ అధ్యక్షులు.వల్లంపట్ల శివసుబ్రమణ్యం, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి వేండా.బాలకృష్ణమూర్తి, ఉప కోశాధికారి వల్లంశెట్టి.శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు పచ్చిపులుసు కృష్ణప్రసాద రావు, ఉపకార్యదర్శి నాగవరపు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో హాజరైన మహిళ భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ అందజేశారు.ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి,భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.పెద్దసంఖ్యలో భక్తులు ప్రత్యేకించి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# ముస్లిం సోదరులకు, సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల(ఒంగోలు) : చీరాల నియోజకవర్గ ముస్లిం సోదరులకు, సోదరీమణులకు చీరాల నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీఎమ్మెల్యే ఆమంచి మాట్లాడుతూ, బక్రిద్ పవిత్రమైన దినంగా ఇస్లామ్ మతంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు.దైవప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ, ముస్లింలు చేసుకునే ఈ పండుగ భక్తి భావానికి, త్యాగానికి చిహ్నమని,ఈ పవిత్రమైన రోజును ముస్లిం సోదరులు దానధర్మాలు,సద్భావనలతో ఆచరిస్తారన్నారు. బక్రిద్ పండగ, అల్లా పట్ల సంపూర్ణ భక్తి భావం, పేదల పట్ల సాయం, ఇతరుల పట్ల సోదర భావాన్ని పెంపొందిస్తుందని, అలాగే పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. కరోనా నేపథ్యంలో అందరూ మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించి నమాజు చేసుకోవాలని కోరారు. కరోనా మహమ్మారి కారణంగా, ఈద్గా దగ్గర నమాజు చేయలేకపోవడం దురదృష్టకరమని, ఆ అల్లా దయవల్ల రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయని, సమస్త మానవాళికి ఆ అల్లా ఆశీస్సులు ఉంటాయని ఆకాంక్షించారు.

# కృష్ణాకు పట్టిసీమే దిక్కైంది...

విజయవాడ, జులై 20, :చంద్రబాబు తన హయాంలో గొప్పగా చెప్పుకునే ప్రాజెక్ట్ పట్టిసీమ. దీని కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించారని, తమ వారికి దోచబెట్టారని విపక్ష వైసీపీ నాడు ఎంత యాగీ చేసినా కూడా నేడు అదే కృష్ణా డెల్టా రైతులకు వరప్రదాయినిగా మారుతోంది. పట్టిసీమను కనుక చంద్రబాబు నాడు కట్టకపోయి ఉంటే కచ్చితంగా ఈ రోజున సీమ రైతులతో పాటు వారు కూడా ఆరున్నొక్క రాగం ఆలపించాల్సి ఉండేది. ఈ రోజున శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని అడ్డగోలుగా తోడేస్తూ కేసీయార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకుని పోతున్నారు. 854 అడుగులకు నీరు చేరితేనే దిగువన ఉన్న రాయలసీమకు నీరు అందేది. ఇపుడు కేసీయార్ సర్కార్ పంతంతో ఆ పరిస్థితి కనిపించడంలేదంటున్నారు. ఇక్కడ చంద్రబాబు గురించి ఒక విషయం చెప్పుకోవాలి. ఆయన ముందు చూపుతోనే పట్టిసీమ ఎత్తి పోతల పథకాన్ని తలపెట్టారు అంటున్నారు. దానికి నాడు ఆయన చెప్పిన కారణం కూడా రాయలసీమ వాసులకు కన్వీనియెన్స్ గా ఉంది. సీమ రైతులు మండకుండా ఆయన గోదావరి జలాలు కనుక కృష్ణా డెల్టాకు మళ్ళిస్తే నీళ్లు మొత్తం సీమ రైతాంగం వాడుకోవచ్చు అని చెప్పుకొచ్చారు. కానీ అప్పటికే చంద్రబాబుకు తెలుసట. తెలంగాణా ఎగువ రాష్ట్రం, పైగా ఎనిమిది దాకా అక్రమ ప్రాజెక్టులు కడుతోంది. అవి కనుక పూర్తి అయితే చుక్క నీరు దిగువకు రాదని, అందుకే ఆదరాబాదరాగా కృష్ణా డెల్టాకు గోదావరి నీరు మళ్ళించారు అంటున్నారు. ఇదే ఇపుడు చంద్రబాబు మీద విమర్శల జడివాన కురిసేందుకు కారణం అవుతోంది. రాయలసీమ రైతులు ఇపుడు నీటి కోసం కటకటలాడుతూంటే ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ తెలంగాణా మీద పల్లెత్తు మాట అనడంలేదు, పైగా ఇదంతా జగన్ నిర్వాకం అంటోంది. జగన్ చేతకానితనం వల్లనే కృష్ణా నది నీళ్ళు లేకుండా పోతున్నాయని కూడా ఆడిపోసుకుంటోంది. అయితే ఈ రకమైన వాదనలను సీమ రైతులు నమ్మడంలేదు. నాడు చంద్రబాబు హయాంలో ఎనిమిది అక్రమ ప్రాజెక్టులకు తెలంగాణ నడుం బిగిస్తే కేవలం పట్టిసీమ కోసం చంద్రబాబు పట్టించుకోకుండా వదిలేశారు అంటోంది. ఇపుడు చంద్రబాబు అత్తింటి ప్రాంతమైన కోస్తా జిల్లాలు బాగున్నాయని, ఆయన పుట్టిన గడ్డ విలవిలలాడుతున్నా పట్టించుకోవడంలేదు అని విమర్శిస్తున్నారు. ఇవన్నీ పక్కన పెడితే తెలుగుదేశం పార్టీని 23 జిల్లాలకు కలిపి ఎన్టీఆర్ పెట్టారు. ఒక దశలో దాన్ని జాతీయ పార్టీగా కూడా చేయాలని అనుకున్నారు. ఇక చంద్రబాబు అయితే తమది జాతీయ పార్టీ అని చెబుతారు. కానీ ఇపుడు చూస్తే ఏపీలో సైతం సీమను వేరు గా చేసి చూసే విధానాన్ని అవలంబిస్తున్నారు అంటున్నారు. సీమ నాలుగు జిల్లాలూ గత ఎన్నికల్లో టీడీపీని ఓడించాయి కాబట్టి చంద్రబాబు తాను మాట్లాడాల్సిన అవసరం లేదని ఊరుకుంటున్నారా అన్న అనుమానాలూ వ్యక్తం చేస్తున్నారు. మరి 2024లో గెలవాలి అంటే సీమ ఓట్లు వద్ద లేక ఈ ఓట్లూ సీట్లూ అన్నీ కూడా వైసీపీకి రాసి ఇచ్చేశారా అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. అంత దాకా ఎందుకు సొంత పార్టీ నేతలు కూడా టీడీపీ అధినాయకత్వం తీరుని తప్పుపడుతున్నారు. ఈ టైమ్ లో చంద్రబాబు జోక్యం చేసుకుని రాయల సీమకు అనుకూలంగా మాట్లాడకపోతే రేపటి ఎన్నికల్లో మళ్ళీ గుండు సున్నాయే టీడీపీకి వస్తుంది అని హెచ్చరిస్తున్నారు కూడా.

# టార్గెట్ సోనియా...!

ఎక్కడ ఎటువంటి అస్త్రాన్ని ప్రయోగించాలో భారతీయ జనతాపార్టీకి బాగా తెలుసు. అందుకే ఎంతటి ప్రత్యర్థులపైన అయినా విజయం సాధిస్తోంది. ఎటువంటి పట్టు లేని ప్రాంతాల్లో సైతం దూసుకుపోతోంది. ఈశాన్య రాష్ట్రాలు మొదలు దక్షిణ బారతం వరకూ విస్తరించింది. ఉత్తరప్రదేశ్ ను వడిసిపట్టేసింది. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెసు కుటుంబానికి ఆయువుపట్టుగా ఉన్న రెండు నియోజకవర్గాలు అమేథీ, రాయ్ బరేలీ. గత ఎన్నికల్లో అమేథీని ఢీకొట్టి రాహుల్ ను పడగొట్టేసింది. తాజాగా రాయ్ బరేలీలో సోనియాకు చెక్ పెట్టే 'దిశ'లో పావులు కదుపుతోంది. ఎంతటి సవాల్ నైనా నవ్వుతూ స్వీకరించే ఫైర్ బ్రాండ్ స్మృతి ఇరానీని సోనియాపై ప్రయోగిస్తోంది. అమేథీలో రాహుల్ ను ఓడించింది. సోనియాపై కూడా స్మృతి ఇరానీనే పోటీకి దింపే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. స్మృతికి పెద్దగా సంబంధం లేని రాయ్ బరేలీలో జిల్లా అభివృద్ధి సహకార సమన్వయ సంఘం (దిశ) కు ఛైర్ పర్సన్ గా స్మృతి ఇరానీని ప్రభుత్వం నియమించింది. సాధారణంగా స్థానిక ఎంపీని ఈ కమిటీకి అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టడం ఆనవాయితీ. దానిని తోసిరాజంటూ కేంద్రమంత్రికి బాధ్యత ఇవ్వడంలోనే పార్టీ ఎత్తుగడ అర్థమవుతోంది. దాంతో సరిపెట్టలేదు. సోనియాను ఆమెకు సహ అధ్యక్షురాలిగా ఉత్తర్వులిచ్చారు. ఇది కచ్చితంగా కాంగ్రెసు అగ్రనాయకురాలిని అవమానించడమే. కాంగ్రెసు పార్టీ ఉత్తరప్రదేశ్ లో నామ్ కే వాస్తేగా మారిపోయి చాలా కాలమైంది. అయినా అమేథీ , రాయబరేలీ నుంచి ఆ పార్టీ అగ్రనాయకులు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. 2014 వరకూ మిగిలిన పార్టీలు కూడా ఆ స్థానాలవైపు వెళ్లలేదు. అక్కడ అనవసరంగా ఖర్చు పెట్టడం, సమయం వృథా చేసుకోవడం అనవసరమని బీఎస్పీ, ఎస్పీ వంటి పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. గాంధీ కుటుంబం ఆ ప్రాంతంపై అంతగా పట్టు సాధించింది. తొలిసారిగా స్మృతి ఇరానీని బీజేపీ రాహుల్ గాంధీపై బరిలోకి దింపింది. అప్రతిహతంగా విజయం సాధిస్తాడనుకున్న రాహుల్ కు స్మృతి ఇరానీ చుక్కలు చూపించింది. సామాన్యుల్లో ఒకరిగా కలిసి పోయి, నియోజకవర్గమంతా కలియతిరిగింది. నియోజకవర్గం తనకు కొత్త అయినా కలివిడితనంతో ప్రజల్ని ఆకట్టుకుంది. ఇలాంటి ప్రతినిధి తమకు కావాలి కదా, అనిపించేలా చేసుకుంది. గాంధీ కుటుంబం చూస్తే నియోజకవర్గం లో గెలవడం మినహా పెద్దగా నియోజకవర్గం మోహం చూడరు. అయినా వారిని ప్రజలు గెలిపిస్తూ వచ్చారు. స్మృతి ఇరానీ దెబ్బను కాచుకుంటూ చచ్చీచెడి రాహుల్ 2014లో గట్టెక్కారు. మళ్లీ 2019లో ఇరానీ పోటీ చేయడంతో అదృష్టం తారుమారైంది. తాను నెగ్గకపోయినా అయిదేళ్లూ ఆ నియోజకవర్గంతో టచ్ లో ఉన్నారు స్మృతి. ఓడిపోయాక పలుసార్లు పర్యటించారు. ఇదంతా ఆమెకు కలిసి వచ్చింది. యువరాజునే ఓడించి ఆమెకు పట్టం గట్టారు అమేథీ ప్రజలు. సామాన్య ఓటర్లు స్మృతిని తమతో ఐడెంటిఫై చేసుకోవడమే ఈ విజయానికి కారణం. అమేథీలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన స్మృతి ఇరానీకి గెలుపోటములతో నిమిత్తం లేదనే చెప్పాలి. పనిచేసుకుంటూ పోతుంటారామె. అదే ఆమె సక్సెస్ కు కారణం. రిస్క్ తీసుకోవడానికి ముందుంటారు. ఎదురుదెబ్బలు ఎన్ని తిన్నా మళ్లీ పడిలేచిన కెరటంలా పోరాడుతుంటారు. ముక్కుసూటిగా , స్పష్టంగా వ్యవహరించే ఆమెకు బీజేపీలో చాలా ఆకర్షణ ఉంది. నిజానికి మోడీ, అమిత్ షా లకు ఆమె పట్ల పెద్దగా సదభిప్రాయం లేదు. కానీ పార్టీలో ఉన్న క్రేజ్. కష్టించే తత్వం స్మృతి ఇరానీకి అవకాశాలు కల్పిస్తున్నాయి. పంతం, పట్టుదల, మొండితనం , ఓటమికి వెరవని తత్వం కారణంగానే సోనియా నియోజకవర్గమైన రాయ్ బరేలీకి ఆమెను పంపించారు. అక్కడ పాగా వేయాలనుకుంటున్నారు. రాయ్ బరేలీ 'దిశ'ఛైర్ పర్సన్ గా ఇరానీ ఎటువంటి ముద్ర వేస్తారనే దానిపైనే నియోజకవర్గ ప్రజల ఆదరణ ఆధారపడి ఉంటుంది. సమాజ్ వాదీ, బహుజన సమాజ్ వంటి పార్టీలు చేయని సాహసానికి బీజేపీ శ్రీకారం చుట్టింది. కానీ స్థానిక ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవ స్థానాన్ని మాత్రం రాజకీయ కారణాలతో కబ్జా చేసింది. అమేథీ, రాయ్ బరేలీ లకు రాహుల్, సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పట్నుంచి ఆ నియోజకవర్గాల బాగోగులను ప్రియాంక చూసుకుంటున్నారు. రాహుల్, సోనియా 1998 నుంచి పూర్తి స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో బిజీ అయిపోయారు. వారికి ప్రతినిధిగా ఈ నియోజకవర్గాలకు అవసరమైన అభివృద్ధి పనులు, ఎన్నికల నిర్వహణ, కార్యకర్తలతో సంబంధాలు, ప్రచారం వంటి వాటికి ప్రియాంక అనుసంధాన కర్తగా ఉంటుండేవారు. సోనియా తర్వాత రాయ్ బరేలీకి ప్రియాంక ను బరిలో దింపుతారని కాంగ్రెసు వర్గాలు సైతం భావిస్తున్నాయి. 2024లోనే సోనియా ఆరోగ్యకారణాలతో పోటీ నుంచి విరమించుకుని ప్రియాంకకు అవకాశం ఇవ్వవచ్చునే వాదన ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా వారసత్వానికి చెక్ పెట్టాలనే దిశలో బీజేపీ స్మృతి ఇరానీని రంగంలోకి దింపింది. కాంగ్రెసు పార్టీకే కాదు, ప్రియాంకకు కూడా ఇదొక పెద్ద సవాల్. ఒకవేళ సోనియా పోటీ చేసినా ఎన్నికల బాధ్యతలను చూడాల్సింది ప్రియాంకనే. అందువల్ల ముగ్గురు మహిళల మధ్య రాజకీయ పోరులో నియోజకవర్గం మొగ్గు ఎటు ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారుతుంది. ఇక్కడ గట్టిగా పోటీ నివ్వాలనే ఉద్దేశంతోనే లోక్ సభ ఎన్నికలకు మూడేళ్ల ముందు నుంచే బీజేపీ సిద్ధమవుతోంది.



# పార్టీలు మారినా... జూపూడికి కలిసొస్తున్న కాలం

ఒంగోలు, జులై 20, :పూడి ప్రభాకర్ రావు నక్కను తొక్కి వచ్చినట్లే ఉంది. పార్టీలు మారుతున్నా ఆయనకు పదవులు దక్కుతున్నాయి. తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పోస్టు దక్కించుకున్న జూపూడి ప్రభాకర్ రావు వైసీపీ లో చేరిన కొద్ది నెలలకే పదవిని దక్కించుకోవడం నిజంగా అదృష్టమే. జూపూడి ప్రభాకర్ రావుకు జగన్ నామినేటెడ్ పోస్టు ఇచ్చారు. సామాజిక న్యాయ సలహాదారుగా జూపూడి ప్రభాకర్ రావును నియమించారు. జూపూడి ప్రభాకర్ రావు 2014 ఎన్నికలకు వరకూ వైసీపీలోనే ఉన్నారు. కొండపి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆయన వైసీపీ నుంచి జంప్ చేశారు. జగన్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటంలో జూపూడి ప్రభాకర్ రావు అప్పట్లో ముందున్నారు. చంద్రబాబు జూపూడి ప్రభాకర్ రావుకు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఇచ్చి గౌరవించారు. పదవీ కాలంలో ఆయన బాగానే కుదురుకున్నారు. కానీ 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. వెంటనే జూపూడి ప్రభాకర్ రావు రూటు మార్చి వైసీపీలో చేరిపోయారు. జగన్ కూడా సాదరంగానే ఆహ్వానించారు. ఎమ్మెల్సీ పదవి వస్తుందని కొంతకాలం, కొండపి ఇన్ చార్జి పదవి ఇస్తారని మరికొంత కాలం జూపూడి ప్రభాకర్ రావు నమ్మకం పెట్టుకున్నారు. కానీ ఈ రెండు పదవులకు జూపూడిని జగన్ దూరంగానే ఉంచారు. జూపూడి ప్రభాకర్ రావు కూడా ఓపికతో ఎదురు చూశారు. ఇటీవల కాలంలో కొంత యాక్టివ్ అయ్యారు. దీంతో జూపూడి ప్రభాకర్ రావు నామినేటెడ్ పోస్టు దక్కింది. ఇక వైసీపీలో ఆయన ఈ పోస్టుతోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుంది. ఎటువంటి పోస్టు ఆయనకు దక్కదు. వచ్చే ఎన్నికలలోనూ టిక్కెట్ జూపూడి ప్రభాకర్ రావు కు దక్కే అవకాశం లేదని జగన్ ఈ నామినేటెడ్ పోస్టు ద్వారా చెప్పినట్లయింది. రానున్న కాలంలో జూపూడి ప్రభాకర్ రావుతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జగన్ ముందుజాగ్రత్తగానే ఈ పదవి ఇచ్చారన్నది పార్టీ వర్గాల నుంచి విన్పిస్తున్న టాక్.



## పోలవరం నిర్వాసితుల కష్టాలు ఇంతింతకాదయా


ఏలూరు, జూలై 20, :పోలవరం పునరావాసంలో భాగంగా ప్రభుత్వం గోకవరం మండలం కృష్ణునిపాలెంలో ప్లాట్ నంబర్ 538ని కేటాయించింది. ప్రస్తుతం ఈ ఇంటి స్లాబు నుంచి వర్షపు నీరు కారుతోంది. మరుగుదొడ్డి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. తాగునీటి సౌకర్యమూ లేదు. ఈ ఇంట్లో ఉండే వీలులేక అదే కాలనీలో మరమ్మతులు పూర్తైన తన బంధువుల ఇంట్లో భార్య, బిడ్డలతో తలదాచుకుంటున్నాడు. చౌడు నేలలో నాసిరకంగా ఇళ్లు నిర్మించారని, ఇంటి చుట్టూ మోకాల్లోతు బురద ఉందని, మరమ్మతుల కోసం కనీసంగా రూ.3 లక్షలు వరకూ ఖర్చవుతుందని వాపోయాడు. గోకవరం మండలంలోని కృష్ణునిపాలెంలో ప్రభుత్వం నిర్మించిన పునరావాస కాలనీలో నిర్వాసులందరిదీ. ప్రభుత్వం ఇక్కడ 1,045 ఇళ్లను పోలవరం నిర్వాసితుల కోసం నిర్మించింది. దేవీపట్నం మండలంలోని ఎ.వీరవరం, సిహెచ్.రమణయ్యపేట, కచ్చులూరు, సీతారం, గంగంపాలెం, కొండమొదలు, తాళ్లూరు, తలిపేరు, దండంగి, తొయ్యేరు, మెట్టగూడెం, మెట్టవీధి, మూలపాడు, మంటూరు, ముమ్మిడిపల్లిలోని గిరిజనేతరులకు ఈ కాలనీలో ఇళ్లను కేటాయించారు. ఇక్కడ ప్రస్తుతం 800 కుటుంబాలు ఉంటున్నాయి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు 25 రకాల మౌలిక వసతులను కల్పించాల్సి ఉంది. అవేమీ లేకుండానే ప్రభుత్వం బాధితులను బలవంతంగా తరలించేసింది. కృష్ణునిపాలెంలో మొత్తం 1,067 ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. ప్రతి లబ్ధిదారునికి ఐదు సెంట్ల స్థలం కేటాయించారు. 2.5 సెంట్లలో ఇంటిని నిర్మించారు. స్థల వివాదం కారణంగా భూయజమానికి కోర్టు కెళ్లడంతో 22 ఇళ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి. మిగిలిన 1,045 ఇళ్లను హడావుడిగా పూర్తి చేసి 2019 జనవరిలో ప్రారంభించారు. వీటిలో 800 ఇళ్లకు మాత్రమే విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. 900 ఇళ్లకు మరుగుదొడ్లను పూర్తి చేసినట్టు చూపారు. కానీ, అవి ఇంకా వివిధ దశల్లోనే ఉన్నాయి. చౌడు భూమి కావడంతో నిర్మాణాలు ఎంతకాలం ఉంటాయో చెప్పలేని పరిస్థితి. ఇంటి స్లాబుల నుంచి నీరు వెళ్లే దారిలేదు. దీనికితోడు స్లాబుల్లో కూడా నాణ్యత కొరవడడంతో ఇంటిపై నిల్చిపోయిన నీరు గదుల్లోకి కారుతోంది. ప్రతి ఐదు ఇళ్లలో రెండు ఇళ్లకు మాత్రమే మరుగుదొడ్లను నిర్మించారు. మిగిలినవి ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయి. మరుగుదొడ్ల కోసం ఏర్పాటు చేసిన గోతుల్లో ఊట నీరు వస్తోంది. మరికొన్ని మరుగుదొడ్లకు డోర్లను కూడా ఏర్పాటు చేయలేదు. కొన్ని ఇళ్లకు తాగునీటి కోసం ఏర్పాటు చేసినా కుళాయిలను మరుగుదొడ్లో బిగించారు. ఇళ్లకు మెట్లు, ప్రహరీలు లేవు. దీంతో, ప్రతి ఇంటినీ రీమోడలింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పునరావాస చట్టం ప్రకారం 25 రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపింది. కానీ, ఇక్కడ కనీస వసతులు కూడా కరువయ్యాయి. ఎక్కడా వీధి దీపాలు లేవు. రాత్రయితే చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. తాగునీటి సదుపాయం కూడా లేదు. వాడకపు నీటిని మాత్రం రోజుకు గంటపాటు సరఫరా చేస్తున్నారు. పూర్తి స్థాయిలో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో మరో పది వరకూ సిసి రోడ్లను వేయాల్సి ఉంది. చట్టం ప్రకారం ఇళ్లతో పాటు శ్మశాన వాటిక, వైద్యశాల, పాఠశాల భవనం, షాపింగ్ కాంప్లెక్స్, పోస్టాఫీసు, బస్సు షెల్టర్, పార్కు, ఆట స్థలాలు, పారిశుధ్య నిర్వహణ కేంద్రం, న్యూట్రిషన్ గార్డెన్, అంగన్‌వాడీ కేంద్రం వంటివి నిర్మించాలి. వీటిలో చాలా పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైనవి కూడా మధ్యలోనే నిలిచిపోయాయి.

## అన్న అలా... చెల్లెలు ఇలా

హైదరాబాద్, జూలై 20, :ఇద్దరూ వైఎస్సార్ బిడ్డలే. ఇద్దరూ ఆయన రక్తమే కానీ చాలా విషయాల్లో మాత్రం తేడాలు ఉన్నాయనే చెబుతారు. జగన్ ఇంట్రావర్ట్ అంటారు. అదే షర్మిలను తీసుకుంటే కలుపుగోలుతనానికి పెట్టింది పేరుగా ఉంటారు అని చెబుతారు. వైఎస్సార్ లో ఉన్న అరుదైన ఈ వ్యక్తిత్వం కుమార్తె షర్మిలకు వచ్చింది అంటారు. జగన్ కి ఈ కలివిడితనం రాలేదు అని కూడా దగ్గర నుంచి చూసిన వారు అనే మాట. జగన్ కాంగ్రెస్ ని వీడి ఈ రోజున అధికారంలోకి వచ్చేంతవరకూ షర్మిలలోని ఈ రకమైన ఫ్రెండ్లీ నేచరే ఆ పార్టీకి శ్రీరామరక్షగా ఉందని కూడా విశ్లేషిస్తారు. షర్మిల ఎపుడూ దేనికీ భయపడే రకం కాదని ఇప్పటికే రుజువు చేసుకున్నారు. ఆమె ఆడపులిగానే రాజకీయాల్లో ఉంటున్నారు. పురుషాధిపత్యం ఎక్కువగా ఉన్న పాలిటిక్స్ లో ఆమె నెట్టుకురావడానికి ఈ క్వాలిటీసే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయని అంటున్నారు. ఆమె ఈ మధ్య హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ఆమెను టార్గెట్ చేస్తూ కొందరు విలేకరులు అడిగిన ప్రశ్నలకు కూడా ఎంతో ఓపికగా ఆమె జవాబు చెప్పడం విశేషం. అందులో జగన్ తో విభేదాలు కానీ, ఆమె మతం గురించి కానీ, తెలంగాణాలో పార్టీ పెట్టడం, తెలంగాణా వాదం వంటి వాటికి షర్మిల చక్కగా తన వాదన వినిపించారు. మీడియాను బాగా కన్విన్స్ చేయగలిగారు. ఎక్కడా ఆమె తప్పించుకోవాలని కానీ ఆ ప్రశ్నలు వద్దని కానీ చూడలేదు. ఈ నేచర్ వైఎస్సార్ ది అని చాలా మంది అంటారు. జగన్ స్వతహాగా మీడియా అధిపతి అయి ఉండి కూడా మీడియా కు బహు దూరంగా ఉంటారు. ఆయన ఒక పట్టాన బయటపడరు. ఆయన మొత్తం పొలిటికల్ కెరీర్ లో పట్టుమని అరడజను మీడియా మీట్లు కూడా నిర్వహించి ఉండరు. ఇక జగన్ మీడియాను అడ్రెస్ చేసే విధానం కూడా భిన్నంగా ఉంటుంది. ఆయన చెప్పాల్సింది చెప్పేసి వెళ్ళిపోతారు తప్ప మీడియా ప్రశ్నలను అసలు ఫేస్ చేయరు. వారు ఏ రకమైన ప్రశ్నలు అడుగుతారో ఈ తలకాయ నొప్పి ఎందుకు అన్నది జగన్ ధోరణి. ఆ విధంగా చూస్తే జగన్ మీద యాంటీ మీడియా ముద్ర బలంగా పడిపోయింది. ఇక నేతలతో కూడా ఆయన అంతగా కలుపుగోలుతనంగా ఉండరనే అంటారు. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు ఎవరి ప్రైవేట్ లైఫ్ వారిదే. కానీ వారు కనుక ఒక్కసారి పబ్లిక్ లైఫ్ లోకి ఎంటర్ అయితే జనాలు ఏమైనా అడుగుతారు. దానిని ఫేస్ చేయాల్సిందే. అంతా అనుకూలమే ఉండదు. రాజకీయంగా ఎంతో ఎదిగిన జగన్ ఈ విషయంలో మాత్రం చెల్లెలు కంటే కూడా వెనకబడే ఉన్నారు అన్నది వైసీపీ లోపలా బయటా కూడా ఒక్కటే మాట. ఎవరైనా కూడా రాణించాలనుకుంటే పబ్లిక్ తో కాంటాక్ట్స్ చాలా అవసరం. దానిని అనుసంధానం చేసేది మీడియా. జగన్ ఎందుకో మీడియాను దూరం పెట్టడం మాత్రం ఆ పార్టీ నేతలకు కూడా నచ్చదు అంటారు. జగన్ తన తీరు మార్చుకుంటే ఇంకా ఉన్నత స్థానాలకు వెళ్తారని అంటున్నారు. మొత్తానికి షర్మిల పూర్తి స్థాయి రాజకీయ నాయకురాలిగా అవతరించాక ఈ పోలిక వచ్చింది. ముందు ముందు అన్నా చెల్లెళ్ళ మధ్య మరెన్ని పోలికలు తీస్తారో చూడాలి.

# సినిమాస్కోప్

## ఈ దెబ్బతో 'రాధే శ్యామ్' ని ముగించేసినట్లే..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ – పూజా హెగ్డే జంటగా నటిస్తున్న వింటేజ్ లవ్ డ్రామా "రాధే శ్యామ్". 'జిల్' ఫేమ్ రాధాకృష్ణ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 1960ల నాటి ఇటలీ నేపథ్యంలో నడిచే ఈ కథలో విక్రమాదిత్య గా ప్రభాస్.. ప్రేరణ గా పూజా కనిపించనున్నారు. అన్నీ ప్లాన్ ప్రకారం జరిగితే జూలై 30న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అనుకున్నారు. కానీ కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ వచ్చి విడుదల వాయిదా పడేలా చేసింది. అయితే ఇప్పటికే మెజారిటీ భాగం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం చివరి దశకు వచ్చేసింది.ప్రభాస్ – పూజా హెగ్డే లు జూలై 22 నుంచి 'రాధేశ్యామ్' సెట్స్ లో జాయిన్ అవ్వబోతున్నట్లు సమాచారం. ఇద్దరు పాల్గొనే సన్నివేశాలతో ప్యాచ్ వర్క్ పూర్తి అవుతుందట. ఇప్పటికే లేట్ అవుతూ వచ్చిన ఈ సినిమా షూటింగ్ ని ఈ దెబ్బతో ముగించాలని చిత్ర బృందం ప్లాన్ రెడీ చేసింది. అలానే సరైన టైమ్ చూసి విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. పాన్ ఇండియా సినిమా కావడంతో అన్ని ఏరియాల్లో థియేటర్స్ పరిస్థితులు చూసి విడుదల చేయాలి కాబట్టి మేకర్స్ అన్నీ విధాలుగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.'రాధే శ్యామ్' చిత్రాన్ని భారీ బడ్జెట్ తో యూవీ క్రియేషన్స్ – టీ సిరీస్ – గోపీకృష్ణా మూవీస్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. వంశీ – ప్రమోద్ – భూషణ్ కుమార్ – ప్రశీద నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మనోజ్ పరమహంస ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. తెలుగు తమిళ మలయాళ కన్నడ వెర్షన్స్ కు జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూరుస్తుండగా.. హిందీ వెర్షన్ కు మిథున్ – మనన్ భరద్వాజ్ కలిసి మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. భాగ్యశ్రీ – జగపతిబాబు – సత్యరాజ్ – కునాల్ రాయ్ కపూర్ – సచిన్ ఖేడ్కర్ – మురళి శర్మ – శాషా ఛత్రి – ప్రియదర్శి – రిద్దికుమార్ – సత్యన్ వంటి స్టార్ క్యాస్టింగ్ ఈ సినిమాలో ఉంది.ఇదిలా ఉండగా ప్రభాస్ 'రాధే శ్యామ్' చిత్రంతో పాటుగా 'సలార్' 'ఆది పురుష్' సినిమాల షూటింగ్స్ కూడా చేయాల్సి ఉంది. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదిపురుష్' ఇప్పటికే తిరిగి స్టార్ట్ అయినట్లు సమాచారం. ప్రభాస్ లేని సన్నివేశాలను గ్రీన్ మ్యాట్ మీద తీస్తున్నారట. 'రాధే శ్యామ్' కంప్లీట్ చేసి ఓం రౌత్ టీమ్ లో ప్రభాస్ జాయిన్ అవుతాడు. 2022 ఆగస్టులో ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రంలో రాముడిగా ప్రభాస్.. సీత పాత్రలో బాలీవుడ్ భామ కృతి సనన్ నటిస్తున్నారు. రావణుడిగా సైఫ్ అలీఖాన్ – లక్ష్మణుడిగా యువ హీరో సన్నీ సింగ్ కనిపించనున్నారు. బాలీవుడ్ సంగీత ద్వయం సాచెత్ తాండన్ – పరంపరా ఠాకూర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. టీ–సిరీస్ ఫిలిమ్స్ బ్యానర్ పై భూషణ్ కుమార్ – కృష్ణ కుమార్ – ప్రసాద్ సుతార్ – రాజేష్ నాయర్ – ఓం రౌత్ లు కలిసి భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కన్నమ్మ కు నారప్ప మరికొన్ని అవకాశాలు తెచ్చిపెట్టేనా..?





విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ "నారప్ప" ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం.. తమిళ 'అసురన్' చిత్రానికి ఆఫీసియల్ రీమేక్ అనే సంగతి తెలిసిందే. నారప్ప పాత్రలో వెంకటేష్ – ఆయన భార్య సుందరమ్మ పాత్రలో ప్రియమణి.. పెద్ద కొడుకుగా కార్తీక్ రత్నం.. ఇలా అందరూ తమ పాత్రలకు న్యాయం చేశారనే ఫీడ్ బ్యాక్ వస్తోంది. అదే సమయంలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో వెంకీ కి జోడీగా నటించిన అమ్ము అభిరామి గురించి కూడా మాట్లాడుకుంటున్నారు.'అసురన్' చిత్రంలో ధనుష్ సరసన మరియమ్మ పాత్రలో నటించిన అమ్ము అభిరామి.. ఇప్పుడు తెలుగు 'నారప్ప' సినిమాలో కన్నమ్మ గా కనిపించింది. 20 ఏళ్ల అభిరామి.. సీనియర్ హీరో వెంకటేష్ కి జోడీగా కుదరలేదనే కామెంట్స్ వచ్చినా.. తన పాత్ర వరకు బాగా చేసిందనే ప్రశంసలు దక్కుతున్నాయి. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న అమ్ము కు 'నారప్ప' మొదటి సినిమా కాదు. ఆల్రెడీ డబ్బింగ్ సినిమాలతో పరిచయం అవడమే కాకుండా.. తెలుగులో డెబ్యూ మూవీ కూడా చేసింది.తమిళ అమ్మాయి అయిన అమ్ము అభిరామి.. విజయ్ హీరోగా రూపొందిన 'ఏజెంట్ భైరవ' అనే డబ్బింగ్ సినిమాలో చిన్న పాత్రతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత 'ఖాకీ' 'గ్యాంగ్' చిత్రాల్లో నటించిన అభిరామి.. తమిళ 'రాచ్చసన్' సినిమాతో మెప్పించింది. తెలుగు 'రాక్షసుడు' సినిమాలో హీరో మేనకోడలి పాత్ర పోషించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో వచ్చిన 'అసురన్' సినిమాతో బాగా ఫేమస్ అయింది.ఈ ఏడాది ప్రారంభంలో (ఫాదర్ – చిట్టి – ఉమ – కార్తీక్) సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో అమ్ము గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఇప్పుడు 'నారప్ప' చిత్రంతో మరోసారి పలకరించింది. తన అభినయంతో తమిళ ప్రేక్షకులను మెప్పించిన అమ్ము అభిరామికి.. నారప్ప తెలుగులో మరిన్ని అవకాశాలు తెచ్చిపెడతాడేమో చూడాలి. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం మణిరత్నం తెరకెక్కిస్తున్న 'నవరస' వెబ్ సిరీస్ లో సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది.

## "పుష్ప" రూమర్స్ పై క్లారిటీ ఇచ్చిన ప్రముఖ నటుడు.!



ప్రస్తుతం స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం "పుష్ప". భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం పాన్ ఇండియన్ లెవెల్లో రచ్చ చెయ్యడానికి సిద్ధం అవుతుంది. అయితే ఈ సినిమాలో సుకుమార్ క్యాస్టింగ్ పరంగా కూడా ఎంత పక్కాగా ఉంటారో తెలిసిందే..మరి లేటెస్ట్ గా ఈ చిత్రంలో ప్రముఖ టాలెంటెడ్ నటుడు అనీష్ కురువిల్లా కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారని పలు ఊహాగానాలు వైరల్ కాగా వాటికి అనీష్ చెక్ పెట్టారు. తనపై వస్తున్న ఈ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదని తెలిపాడు. అలాగే సుకుమార్ దర్శకత్వంలో నటించాలని తనకి కూడా ఉందని కానీ ఈ సినిమాలో మాత్రం తాను నటించడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ భారీ చిత్రం రెండు పార్టులకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

## 'విక్రమ్' పుకార్లు నిజమే అయితే మరో విశ్వరూపమే




యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ ఇప్పటి వరకు ఎన్నో విలక్షణ పాత్రలు చేశారు. మరగుజ్జు వాడి పాత్ర నుండి పండు ముసలి వాడి పాత్ర వరకు ఎన్నో పాత్రలు చేసిన కమల్ హాసన్ ప్రస్తుతం తాను నటిస్తున్న 'విక్రమ్' సినిమాలో మరో విభిన్నమైన రోల్ లో కనిపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. తమిళ మీడియా వర్గాల నుండి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం విక్రమ్ సినిమా కమల్ హాసన్ గుడ్డి వాడి ఎ ా ( త ే ల ో కనిపించబోతున్నాడట.ఇప్పటి వరకు ఆయన చేసిన సినిమాలకు ఈ సినిమాకు చాలా వ్యత్యాసం ఉంటుందని అంటున్నారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఈ సినిమాలో కమల్ నట విశ్వరూపంను చూపించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే చాలా సినిమాల్లో కమల్ హాసన్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన నటన ఆస్కార్ అవార్డు లెవల్ లో ఉంటుందనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.కమల్ నటనకు మంచి కంటెంట్ యాడ్ అయితే అదో అద్భుతంగా నిలుస్తుందని ఇప్పటికే వచ్చిన పలు సినిమాలతో నిరూపితం అయ్యింది. అందుకే ఈ సినిమా లో కమల్ అంధుడిగా నటించడం వల్ల ఖచ్చితంగా ఆయన నట విశ్వరూపం మళ్లీ అభిమానులు చూసే అవకాశం ఉంటుందని అభిమానులు మరియు మీడియా వర్గాల వారు నమ్మకంగా ఉన్నారు. విక్రమ్ సినిమాను పాన్ ఇండియా కంటెంట్ గా రూపొందిస్తున్నారు.ఈ సినిమాలో తమిళ స్టార్ విజయ్ సేతుపతి మరియు మలయాళ లేటెస్ట్ సూపర్ స్టార్ ఫాహద్ ఫాజిల్ లు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. వీరిద్దరు కూడా విలన్ గా నటిస్తే సినిమా రేంజ్ మరో లెవల్ లో ఉంటుందని ఇప్పటికే టాక్ వినిపిస్తుంది. ఇద్దరు సూపర్ విలన్ లు ఉండబోతున్న ఈ సినిమాలో హీరో గుడ్డి వాడు అంటే వినడానికే కాస్త విభిన్నంగా విచిత్రంగా ఉంది. కనుక ఇది ఖచ్చితంగా వర్కౌట్ అవుతుందని ఈ కాంబో ను చూసేందుకు అయినా ప్రేక్షకులు థియేటర్ల ముందు క్యూ కట్టడం ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు నమ్మకంగా చెబుతున్నారు.గతంలో కమల్ హాసన్ ఒక సారి గుడ్డి వాడి పాత్రలో నటించాడు. కాని అప్పటి పరిస్థితులు ఇప్పటి పరిస్థితులు చాలా వేరు. కనుక ఈ సినిమాలో కమల్ గుడ్డి వాడిగా కనిపించేందుకు సిద్దం అవ్వడం చాలా పెద్ద నిర్ణయంగా మీడియా వర్గాల వారు అంటున్నారు. వందల కోట్లు పెట్టుబడి పెట్టే సినిమాలో హీరో గుడ్డి వాడు అయితే ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో అనే భయం నిర్మాతలకు ఉంటుంది. కాని కమల్ అక్కడ ఆ పాత్రను చేయబోతున్న కారణంగా నిర్మాత మాత్రమే కాకుండా ప్రేక్షకులు కూడా గుండెల మీద చేయి వేసుకుని హాయిగా సినిమా ఎంజాయ్ చేయవచ్చు అంటున్నారు.ఈ సినిమా ను వచ్చే ఏడాదికి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఖైదీ మరియు మాస్టర్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లను దక్కించుకున్న కారణంగా విక్రమ్ కూడా ఆయనకు మరో విజయాన్ని కట్టబెట్టడం ఖాయం అంటూ మీడియా వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com